# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
12-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 360

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


రాజకీయాల్లో అవకాశాల్ని అందిపుచ్చుకున్నవారే ఎదుగుతారు. ప్రజల పక్షాన నిలిచి పోరాడి.. ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేయడం అంత తేలికైన విషయం కాదు. అధికారంలో చేతిలో ఉన్నవేళ.. సర్కారు ఒక పట్టాన వినదు. అలాంటి పరిస్థితుల్లోనూ.. తగ్గకపోతే మొత్తానికే నష్టమన్న సంకేతం సర్కారుకు అర్థమయ్యేలా చేయటం చాలా అవసరం. అలా చేసినవారు తర్వాతి కాలంలో తిరుగులేని నాయకులవుతారు. వెలుగుమట్ల బాధితుల విషయంలో కల్వకుంట్ల కవిత నాయకురాలిగా సక్సెస్ అయ్యారు.



# కేటీఆర్ మిస్.. కవితకు క్రెడిట్



- వెలుగుమట్ల వివాదాన్ని అందిపుచ్చుకున్న కవిత
- బాధితులకు న్యాయం కోసం పోరాటం.. నిరాహార దీక్ష
- ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో పెరిగిన ఇమేజ్
- ప్రెస్ మీట్లు, సోషల్ మీడియాకే పరిమితమైన కేటీఆర్
- తమ వల్లే సర్కారు దిగొచ్చిందని చెప్పలేని పరిస్థితి

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

సరైన సమయంలో స్పందించే విషయంలో తన టైమింగ్ కు తిరుగులేదన్న విషయాన్ని తన చేతలతో చేసి చూపించారు. అదే సమయంలో ఆమె సోదరుడు కేటీఆర్ మాత్రం ఈ విషయంలో ఫెయిల్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు అందివచ్చిన వెలుగుమట్ల వివాదంలో అన్నాచెల్లెళ్లు అయిన కేటీఆర్.. కవితల తీరు భిన్నంగా ఉంది. ఈ వ్యవహారంలో

మిగతా 2లో

## తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి



'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి

- హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
- రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి
- రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు
- నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

మిగతా 2లో

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా




రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం

సిఎం రేవంత్ తదితరుల హాజరు



# వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే!





దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లీన్ చిట్

ఫిరాయింపు పిటిషన్లపై ప్రసాద్ కుమార్ తీర్పు


- పార్టీ మారారనేందుకు సాంకేతిక ఆధారాల్లేవని వెల్లడి
- స్పీకర్ తీరును తప్పుబట్టిన బీఆర్ఎస్ నేత కేటీఆర్
- తమను ప్రశ్నించే అర్హత కేటీఆర్ కు లేదన్న కడియం
- తమపై కేటీఆర్ వి కక్షసాధింపు రాజకీయాలన్న దానం

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల చుట్టూ తిరిగిన రాజకీయ డ్రామా ఎట్టకేలకు ముగిసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు వెలువరించారు. వీరిద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలేనని, పార్టీ మారారనేందుకు సాంకేతిక ఆధారాల్లేవని ప్రకటించారు. దీంతో వీరిపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

నిజానికి ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఇంత త్వరగా ముగుస్తుందని ఎవరూ ఊహించలేదు. గతంలో ఇలాంటి విషయాల్లో సుదీర్ఘమైన జాప్యం జరిగేది. వివాదాన్ని ఐదేళ్లపాటు కొనసాగించి.. మరో ఒకటి రెండు రోజుల్లో ఆ ఎమ్మెల్యేల పదవీకాలం ముగుస్తుందనగా స్పీకర్ తీర్పు వెలువరించిన సంఘటనలు గతంలో ఉన్నాయి. కానీ, ఈసారి మాత్రం వ్యవహారం ఇంత వేగంగా ముగియడానికి ప్రధాన కారణం సుప్రీంకోర్టు జోక్యమే. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో 10 మంది కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీ స్పీకర్ కు ఫిర్యాదు చేయడం, అయినా స్పీకర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ నేతలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

- మిగతా 2వ పేజీలో



## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్

రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం

సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

మిగతా 2లో

## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ

రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ

విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా

స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు

ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..

మిగతా 2లో

మిగతా 2లో



# అవినీతి డీఎంకెను సాగనంపాల్సిందే

తమిళనాడు అభివృద్ధి కోసం వేలకోట్ల నిధుల వెచ్చింపు

తిరుచారపల్లి సభలో ప్రధాని మోడీ

**తిరుచిరాపల్లి, (క్రైమ్ మిర్రర్):** తమిళనాడులో కేంద్రం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోందని, ఇదే విషయం గతంలోనూ తాను చెప్పడం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అవినీతి డీఎంకే

# వాణిజ్య నౌకలపై గురి!

భారీ స్థాయిలో దాడులకు దిగుతున్న ఇరాన్

దుబాయ్ విమానాశ్రయం, చమురు కేంద్రాలపైనా

బ్యాంకులు, ఆర్థిక సంస్థలూ లక్ష్యమేనని ప్రకటన

భారతీయునితో సహా నలుగురికి గాయాలు

ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్, అమెరికా

దాడులతో దద్దరిల్లిన టెహ్రాన్, ఇతర నగరాలు



దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధ బీభత్సం తగ్గుముఖం పట్టే సూచనలే కన్పించడం లేదు. 12వ రోజైన బుధవారం ఇజ్రాయెల్--అమెరికా, ఇరాన్ భారీ స్థాయిలో పరస్పర దాడులను కొనసాగించాయి.




# వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే!

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవడంలో స్పీకర్ ఆలస్యం చేస్తున్నారంటూ వారు సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ ఏడాది మార్చి 12 లోగా అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది. గడువు ముగుస్తుండడంతో, స్పీకర్ వరుస విచారణలు చేపట్టి, అందరూ ఊహించినట్లుగానే ఈ పిటిషన్లను కొట్టివేశారు. గురువారం (మార్చి 12న) సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణకు రానున్న తరుణంలో ఒక రోజు ముందే స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు.

**ఆధారాలు లేవని క్లీన్ చిట్!**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి పార్టీ ఫిరాయించినట్లు బలమైన ఆధారాలు లేవని స్పీకర్ తన నిర్ణయంలో పేర్కొన్నట్లు సమాచారం. ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం.. ఆ తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకోవడమే కాకుండా.. పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఇక స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి.. ఆ తరువా తన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ తరఫున వరంగల్ ఎంపీగా గెలవడంలో కీలక పాత్ర పోషించారు. ఈయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పిటిషన్ వేశారు. అయితే.. దానం నాగేందర్, కడియం శ్రీహరి సాంకేతికంగా మరో పార్టీలో చేరినట్లు రికార్డుల్లో నిరూపితం కాలేదని స్పీకర్ ప్రసాద్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్, ఇప్పుడు ఈ ఇద్దరికీ కూడా ఊరటనిచ్చారు.

**మళ్లీ సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్?**

మొత్తంగా 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అనుకూలంగా స్పీకర్ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీయవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్ నేతలు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం కనిపిస్తోంది. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా, ఒక్కరిపై కూడా అనర్హత వేటు పడకపోవడం విస్మయానికి గురిచేస్తోందని, సాంకేతిక కారణాలతోనే వీరందరికీ క్లీన్ చిట్ ఇచ్చారా అని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. వాస్తవానికి పార్టీ ఫిరాయింపుల చట్టం అనేది రాజకీయాల్లో నైతికతను కాపాడటానికి ఉద్దేశించినది. కానీ, ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే చట్టంలోని లొసుగులను వాడుకుని ఎమ్మెల్యేలు ఒక పార్టీ నుంచి మరో పార్టీకి సులభంగా మారిపోతున్నారనే చర్చ మొదలైంది. ఏది ఏమైనా, స్పీకర్ నిర్ణయంతో కాంగ్రెస్ క్యాంప్‌లో పండుగ వాతావరణం నెలకొనగా, బీఆర్ఎస్ శిబిరాన్ని మాత్రం మరింత ఆగ్రహానికి గురిచేస్తోంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయం అప్రజాస్వామికమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్పీకర్ స్థానంలో ఉండి నిష్పక్ష పాతంగా వ్యవహరించాల్సిన వారు.. ఇలా ఏకపక్షంగా, అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం దారుణమని వ్యాఖ్యానించారు. అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో వారే సరైన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. అయితే.. కేటీఆర్ వ్యాఖ్యలను దానం నాగేందర్, కడియం శ్రీహరి తీవ్రంగా ఖండించారు. ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ కు, కేటీఆర్ కు లేదని కడియం శ్రీహరి అన్నారు. గతంలో ఎంత మంది ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారో మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కేటీఆర్ కు అప్పుడు నైతికత గుర్తుకురాలేదా? అని మండిపడ్డారు. అంతేకాదు.. కేటీఆర్ ముందుగా తన చెల్లి విషయాన్ని తేల్చుకోవాలని సూచించారు. కేసీఆర్ కుటుంబంలో మాదిరిగానే తన కుటుంబ సభ్యులం కూడా వేర్వేరు పార్టీల్లో ఉన్నామని చెప్పారు. కాగా, కేటీఆర్ లక్ష్యంగా దానం నాగేందర్ విమర్శలు గుప్పించారు. 20223 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పుడు కేటీఆర్ బాధపడలేదని, 2018లో ముఖ్యమంత్రి పదవి దక్కలేదని తెగ బాధపడ్డారని అన్నారు. ఇప్పుడు ఆ బాధ మరింత పెరిగిందని, అందుకే.. తమపై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని దానం విమర్శించారు. అంతేకాదు..తాను ఇప్ప టికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీకార్యక్రమాల కు పిలిస్తే వెళ్తానని చెప్పారు.

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

## కేటీఆర్ మిస్.. కవితకు క్రెడిట్

అందరి కంటే ఎక్కువగా హైలెట్ అయ్యింది కవితనే. దీనికి కారణం.. బాధితుల పక్షాన నిలిచి పోరాడాలని నిర్ణయించుకోవడమే కాదు.. అందుకు ఎంతవరకైనా సరే వెళదామన్నట్లుగా ఆమె తీరు కనిపించింది. అందుకు తగ్గట్లే ఖమ్మం వెళ్లిన కవిత.. బాధితులతో కలిసి.. వారితో పాటే.. వారి వద్దే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి సంఘీభావంగా బాధితుల పూరిగుడిసెల్లోనే ఉన్నారు. ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచేలా చేశారు. అయితే తన దీక్షను ఆపే ప్రసక్తే లేదని తేల్చిన కవితను.. అర్ధరాత్రి వేళ బలవంతంగా పోలీసులు ఖమ్మం నుంచి హైదరాబాద్ కు తీసుకొచ్చారు. అయినప్పటికీ తాను దీక్షను కొనసాగిస్తానని, ప్రభుత్వం సానుకూల ప్రకటన చేసే వరకు తన పోరు ప్రకటించారు.

**చెల్లెలికి భిన్నంగా అన్న తీరు..**

చెల్లెలు కవిత నేరుగా ఇలా క్షేత్రస్థాయిలోకి వెళ్లి పోరు చేస్తే.. ఆమె అన్న కేటీఆర్ మాత్రం డిజిటల్ మీడియా.. సోషల్ మీడియాలను వేదికగా చేసుకొని ప్రభుత్వాన్ని విమర్శించారు. అర్ధరాత్రి వేళ గుడిసెల కూల్చివేతలకు సంబంధించిన వీడియోను షేర్ చేశారు. పేదల వ్యతిరేక ప్రభుత్వమంటూ ప్రెస్ మీట్లు పెట్టటం.. ప్రభుత్వ తీరును తప్పు పడుతూ దుమ్మెత్తిపోయడానికే పరిమితమయ్యారు. అంతేతప్ప.. నేరుగా బాధితుల వద్దకు వెళ్లి.. వారితో మమేకమై.. వారికి అండగా ఉంటామన్న భరోసా ఇవ్వలేదు. వారితో కలిసి పోరాటంలో పాలుపంచుకోలేదు. దీంతో.. కేటీఆర్ కు మించి కవితనే ఈ వ్యవహారంలో హైలెట్ అయ్యారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తాజాగా రేవంత్ రెడ్డి సర్కారు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని ప్రకటించటంతో.. కవిత పోరాటం వల్లే ఇదంతా సాధ్యమైందన్న మాట వినిపిస్తోంది. దీంతో కవిత ఇమేజ్ ఒక్కసారిగా పెరిగిపోయే అవకాశం ఉంది. మరి దీనిని కేటీఆర్ ఎలా తీసుకుంటారో, రేసులో ముందుండేందుకు తదుపరి ఏం చేస్తారో చూడాల్సి ఉంది.

## అవినీతి డిఎంకెను సాగనంపాల్సిందే

పాలనకు ఉద్వాసన పలకాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నట్టు చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో తిరుచిరాపల్లిలో బుధవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. 'గత పర్యాయం తిరుచ్చి వచ్చాను. అప్పుడు రూ.20,000 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించాను. కొద్దిరోజుల క్రితం మదురైలో పర్యటించాను. రూ.4,400 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టాం. ఈరోజు రూ.5,600 కోట్ల ప్రాజెక్టులకు సంబంధించిన ప్రోగ్రాం కోసం వచ్చాను. తమిళనాడు ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నో పెట్టుబడులు పెడుతున్నాం. వీటిలో క్లీన్ ఎనర్జీ, మ్యాన్యుఫ్యాక్చరింగ్, హైవేలు, రైల్వేలు, గ్రామీణ రోడ్లు వంటి కీలక రంగాలు ఉన్నాయి. వీటి వల్ల వేలాది మంది యువతకు కొత్తగా ఉద్యోగాలు వస్తాయి' అని మోదీ తెలిపారు. తమిళనాడులోని అధికార డీఎంకే ప్రభుత్వంపై మోదీ విమర్శలు గుప్పించారు. స్టాలిన్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించిన నిధులు దారిమళ్లిస్తున్నారని, ఒక కుటుంబానికి లబ్ది చేకూర్చేందుకు ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాలను డబ్బులకు అమ్ముకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. డీఎంకేను గ్దదె దింపేందుకు రాష్ట్ర ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుందని, తద్వారా ఇప్పుడు యావత్ ప్రపంచం మదురై ముంగిట వాలుతుందని అన్నారు. రాష్ట్రంలోనే అతి పురాతన విమానాశ్రయాల్లో ఇది ఒకటని, దక్షిణ తమిళనాడుకు గేట్‌వే అని ప్రశంసించారు.

## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

(మొదటి పేజీ తరువాయి)

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

## తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ది చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం.

## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు.

## వాణిజ్య నౌకలపై గురి!

(మొదటి పేజీ తరువాయి)

పర్షియన్ గల్ఫ్ పొడవునా పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ భారీ స్థాయిలో దాడులకు దిగింది. యూఏఈ నౌకాశ్రయంలో ఒక కంటైనర్ నౌకపై డ్రోన్ దాడి జరిపింది. నౌక పూర్తిగా ధ్వంసమైనట్టు పేర్కొంది. అంతేగాక దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంపైనా ఇరాన్ మరోసారి డ్రోన్ దాడులు జరిపింది. రెండు డ్రోన్లు విమానాశ్రయంపైనే పడి పేలిపోయాయి. ఈ ఘటనలో ఒక భారతీయునితో సహా నలుగురు గాయపడ్డారు. అయితే విమానాల రాకపోకలు యథావిధిగా కొనసాగినట్టు విమానాశ్రయ వర్గాలు పేర్కొన్నాయి. అంతేగాక గల్ఫ్‌లోని అతి పెద్ద చమురు శుద్ధి కేంద్రాలపై కూడా ఇరాన్ ఎడాపెడా దాడులు జరిపింది. ఇకపై పశ్చిమాసియాలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకుని పెద్దపెట్టున దాడులు చేస్తామని ఇరాన్ జాయింట్ మిలిటరీ కమాండ్ ప్రకటించింది. దాంతో ఆ ఆర్థిక సంస్థల పరిస్థితిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ప్రయోగించిన 8 డ్రోన్లను నేలకూల్చినట్టు కువైట్, 5 డ్రోన్లను అడ్డుకున్నట్టు సౌదీ అరేబియా వెల్లడించాయి. ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపైకి ప్రయోగించిన 6 బాలిస్టిక్ క్షిపణులను కూడా నేలకూల్చినట్టు సౌదీ తెలిపింది. ఖతర్, ఒమన్, బహ్రెయిన్‌పై కూడా ఇరాన్ పెద్ద సంఖ్యలో డ్రోన్ దాడులు జరిపింది. ఇరాన్ దాడుల నేపథ్యంలో రువైస్ చమురు శుద్ధి కేంద్రాన్ని మూసేస్తున్నట్టు యుఏఈ ప్రకటించింది. ఇజ్రాయెల్‌లో టెల్ అవీవ్, జెరూసలేంతో పాటు పలు నగరాలపైకి భారీగా క్షిపణులు ప్రయోగించింది. మరోవైపు ఇజ్రాయెల్--అమెరికా సంయుక్త దాడులు బుధవారం కూడా ఇరాన్‌ను అల్లాడించాయి. రాజధాని టెహ్రాన్‌తో పాటు దేశవ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాలపై క్షిపణులు, బాంబుల వర్షం కురిసింది. టెహ్రాన్‌లోని బ్యాంక్ సఫా భవనం దాడుల్లో తీవ్రంగా దెబ్బ తింది. దాని సిబ్బందిలో పలువురు మృత్యువాత పడ్డట్టు ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ తెలిపింది. నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపైనా భారీగా క్షిపణి దాడులు జరిగాయి. హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థను లక్ష్యం చేసుకుని లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు బుధవారమూ కొనసాగాయి. రాజధాని బీరూట్‌లో అత్యంత జనసమ్మర్దంతో కూడిన ఐచా బకర్ ప్రాంతంలో పలు భవనాలు దాడుల్లో పూర్తిగా దెబ్బతిని మంటల్లో చిక్కుకున్నాయి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 12-6-2026


# సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 11:** భారత తొలి మహిళా టీచర్ సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో అందరికీ సమానమైన, నాణ్యమైన ఉచిత విద్య కోసం ఉద్యమిద్దాం.చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద మాట్లాడుతూ బాలికా విద్యా కోసం,మహిళా సంక్షేమం కోసం సావిత్రి భాయి పూలే అసాధారణ కృషి చేశారని అన్నారు.వారు సాగించిన పోరాటాల స్ఫూర్తితో విద్యార్థి లోకం విజ్ఞాన మహిళా సాధికారతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు,మానవతా మూర్తి,సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపేందుకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలనీ అన్నారు.వారి ఆశయాల వెలుగులో నాణ్యమైన విద్య కోసం విద్యార్థిలోకం పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.వారి కాలంలో విద్యా అందరికీ అందాలని సామాజిక,సాంస్కృతిక అధిపత్యాలు రద్దు కావాలని భావించి వారు అసమాన పోరాటాలు చేశారని గుర్తు చేశారు.1848 లోనే బాలికల విద్య కోసం తొలి మహిళా పాఠశాలను స్థాపించి విద్యను సామాన్యులకు,మహిళకు అందుబాటులో తెచ్చిన తీరు ప్రశంసనీయం అని అన్నారు. దేశంలో ప్రభుత్వాలు అనాలోచిత నిర్ణయాల కారణంగా దేశంలో సామాజిక రుగ్మతలు,వివక్షలు, అసమానతలు విజృంభిస్తున్నాయని అన్నారు.ఈ విధా నాలకు వ్యతిరేకంగా యువత అక్షర పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాజకీయ సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక రంగాలలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం,అవకాశాలు ఇవ్వాలని అన్నారు.మహిళలపై జరుగుతున్న ఆధిపత్య దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.నేటి యువతరం మహాత్మ జ్యోతి రావు పూలే,సావిత్రి భాయి పూలే దంపతుల స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బండారు రాణి, మహంకాళి ఋతు,తేజ,చిన్నారి విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటు టీకాల పంపిణీ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల కేంద్రంలో పశువులలో వ్యాపించే ప్రమాదకరమైన గాలి కుంటు వ్యాధి నివారణ కోసం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమం పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, పశువైద్య సిబ్బంది మరియు స్థానిక రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణలో గాలి కుంటు టీకాలు ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. టీకాలు వేయడం ద్వారా పశువులను గాలి కుంటు వంటి అంటువ్యాధుల నుండి రక్షించుకోవచ్చని డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు.

## మంతపురి గ్రామంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు కోసం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుని కలసిన ఎమ్మార్పియస్ నాయకులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధి ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డా,, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం కోసం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి ఎమ్మార్పియస్ బృందం మంతపురి గ్రామ యువకులతో కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగుతున్న విగ్రహాల స్థాపన కమిటికి అధికారులు,ప్రజలు సహకారంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య,ఎమ్మార్పియస్ ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ, మంతపురి గ్రామ నాయకులు గ్యార భిక్షపతి మాదిగ,కందుల కర్ణాకర్, దిలీప్, రాజు, కృష్ణ, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గౌడ సంఘం భూమిలో ఈత చెట్లు దగ్ధం

**తగలబడటానికి కారణమైన వారిని పట్టుకుని అరెస్టు చేస్తాం సీఐ హనుమంత్**





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ పంచాయతీలో గౌడ సంఘానికి చెందిన ఐదు ఎకరాల భూమిలో సుమారు ఆరు వందల ఈత చెట్లు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది.బుధవారం రోజు సిఐ హనుమంతు ఈత చెట్లను పరిశీలించి తగలబడడానికి కారణమైన వారిని వెంటనే పట్టుకుని అరెస్టు చేస్తామని ఆయన అన్నారు.వీరివెంటా గౌడ సంఘం అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చౌడపూర్ మండల ఏఈఓ విశ్వనాథ్ ను సన్మానించిన యువజన సంఘాల నాయకులు

**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా జేఏసీ వ్యవసాయ కోశాధికారిగా చౌడపూర్ మండల ఏఈఓ విశ్వనాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని చౌడపూర్ మండల యువజన సంఘాల నాయకులు బుధవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి వెంకటేష్, యువజన సంఘాల నాయకులు శ్రావణ్ కుమార్, కళ్యాణ్,నరేష్,నర్సింలు,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పరిగి అశోక్, బోయిని బాలరాజ్, కటారి జంగయ్య, పవన్ రెడ్డి,భూపతి రెడ్డి, నరేష్, బుచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు,





## గ్రామాల్లో కుక్కల కోతుల బెడద నుంచి కాపాడండి

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాలల్లో కుక్కల,కోతుల బెడద సమస్య ప్రజలను తీవ్రంగా మనోవేదనకు గురిచేస్తోంది.దారి వెంటా వెలుతున్న వాహనాల వెంటా వేగంగా పరిగెత్తుతూ కుక్కలు వాహనదారులను పడేస్తున్నాయి.నిత్యం ఇండ్లలోకీ కోతలు దూరి వంట సామాగ్రిని ఎత్తుకెళ్ళి నష్ట పరుస్తున్నాయి. మనుషులపై దాడికి పాల్పడుతున్నాయి.పంట పోలాలను నష్ట పరుస్తున్నాయి. ఏమిచెయ్యాలో ఏలా పంటలను రక్షించుకోవాలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ కుక్కల, కోతుల బెడద నుంచి రక్షించాలని గ్రామస్తులు,రైతులు గ్రామపంచాయతీ గ్రామసభలలో ఈ సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గానికీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కుక్కల,కోతుల బెడద నుంచి ప్రభుత్వ అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లి ఈ కుక్కల, కోతుల సమస్యను పరిష్కరించాల్సిందిగా గ్రామస్తులు గ్రామ పంచాయతీ పాలకవర్గాన్నీ వేడుకుంటున్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన కోమల్ల జలందర్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపెల్లిమండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో 100 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు బుధవారం పంపిణీ చేసిన కోమల్ల జలందర్. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోమల్ల జలందర్ ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి సార్, జీ స్కిల్స్ యజమాని ముంజంపల్లి రమేష్, వార్డ్ మెంబర్ సంగెం కళ్యాణ్ కుమార్, వార్డ్ మెంబర్ ఐతరవేని మధు మరియు ఐతరవేని వెంకటేష్, కత్తెర్ల హరీష్, ఓర్సు శేషి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్లు కోల్పోయిన వారందరికీ పునరావాసం కల్పించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వెలుగుమట్ల భూదాన్ భూముల ప్రజలకు జరిగిన అన్యాయం మరియు శాంతియుత నిరసనకారుల పట్ల అధికారులు వ్యవహరించిన తీరుపై బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు శివశంకర్ కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి శివశంకర్ మాట్లాడుతూ వెలుగుమట్ల భుదాన్ భూములలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాల ఇళ్లను ఎలాంటి ప్రత్యామ్నాయ పునరావాసం చూపకుండా అధికారులు వ్యవహరించిన తీరు అవమానవీయమైనదని, ?నిరుపేదల జీవనోపాధిని దెబ్బతీసే చర్యలకు నిరసనగా, బాధిత కుటుంబాలకు అండగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఖమ్మంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కవితను హైదరాబాద్ తీసుకురావడం, నిరవధిక నిరాహార దీక్షకు ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనంలా కేవలం 311మందికి 75 గజాల ఇంటిస్థలంతో ఇల్లు నిర్మాణం చేస్తామంటూ టోకన్ ఇచ్చి మిగతా కొద్దిమందికి సొంత ఊరిలో ఇస్తామంటూ, మరికొంతమందిని అనర్హులుగా చెప్పడం అప్రజాసామ్యమని,భూదాన్ ఉద్యమం ద్వారా నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లోంచి వారిని గెంటివేయడం, అణగారిన వర్గాల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలా వారి ఇళ్లను నేలమట్టం చేయడం సామాజిక న్యాయానికి గొడ్డలిపెట్టు లాంటిదని, ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాలకు పునరావాసం కల్పించి ఈ సమస్యపై బాధితులు, వారి ప్రతినిధులతో తక్షణమే నిర్మాణాత్మక చర్చలు ప్రారంభించాలని తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూర్ మండలం తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన క్రికెట్ సీజన్3 ఫైనల్ విజేతలకు మొదటి బహుమతి 30000 రెండవ బహుమతి 20000 మూడవ బహుమతి 10000 అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్ రావు. అదితులుగా హాజరైన కోడి గిరిబాబు గారు, గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్ గారు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్ ఆర్గనైజర్ కాశీమళ్ళ అనీల్,మాదగోని అరుణ్, కల్లెట్ల మారయ్య , గుండ్రెడ్డి సంజీవ రెడ్డి పోలోజు సత్యనారాయణ చారి, కురుపాటి శేఖర్ కాశీమళ్ళ శ్రీనివాస్ రావు, కాశీమళ్ళ శివ, ఉప సర్పంచ్ నిర్మల-లక్ష్మయ్య, వార్డ్ మెంబర్స్ కురుపాటి ఏసోబు, సల్వాది ఆర్యన్, కాశీమళ్ళ శ్రీనివాస్ రావు, భూతరాజు పరమేష్,కురుపాటి సంధ్యా-శంకర్, కాశీమళ్ళ కిరణ్, కురుపాటి సురేష్, ఆర్గనైజషన్ సభ్యులు మరియు మొదటి, రెండవ, మూడవ బహుమతి క్రీడాకారులు పాల్గొన్నారు.



# హెల్త్ క్యాంప్ ద్వారా ప్రజల ఆరోగ్యంపై దృష్టి -- ఎమ్మెల్యే కాలే యాదయ్య

క్రైమ్ మిర్రర్ షాబాద్: ప్రజాపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లిలో భాగంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వివిధ గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చందనవెల్లి గ్రామాన్నీ సందర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు.ఈ క్యాంపులో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను, అలాగే ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు మరియు సమస్యల గురించి



వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ యొక్క ఆరోగ్య కేంద్రంలో కానీ ఏమైనా సమస్యలు ఉన్న నేరుగా తన కాల్ చేయాలని తన నెంబరు ఇస్తానని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేక వైద్యుల సహాయంతో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు ప్రతి శాఖకు చెందిన అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు మొత్తం 99 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ యొక్క కార్యక్రమంలో ఈ క్యాంపు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది ఇలాంటి క్యాంపులు నిర్వహించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నాము ప్రజలతో మమేకమై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామనీ తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్క సమస్యకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి ప్రత్యేకమైన డాక్టర్లతో కన్సల్టెంట్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వాయిస్ ఛైర్మెన్ కావలి చంద్రశేఖర్, చందనవెల్లి సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి, ఉప సర్పంచ్ శ్రీశైలం, చేవెళ్ల ఆర్డిఓ పార్థ సింహ రెడ్డి, షాబాద్ ఎమ్మార్వో ఎండి అన్వర్, స్థానిక ఎంపీడీవో అపర్ణ, చేవెళ్ల డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, చందనవెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రణీత్, మరియు గ్రామ ప్రజలు అయిన శ్రీహరి,రమేష్, రాఘవాచారి, మల్లేష్ చారి, వెంకటేష్, కిష్టయ్య, గోపాల్, రామచంద్రయ్య, రాజమల్లు, గీత, ఇతర గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిపక్షం లేని చోట ప్రజాస్వామ్యం బతుకుతుందా?

**ప్రజాస్వామ్యం అనేది కేవలం ఐదేళ్లకోసారి వేసే ఓటు ముద్ర కాదు. అది ఒక జీవన విధానం, ఒక నిరంతర సంభాషణ. ఒక దేశం యొక్క ప్రగతి కేవలం పాలక పక్షం తీసుకునే నిర్ణయాలపైనే కాకుండా, ఆ నిర్ణయాలను ప్రశ్నించే ప్రతిపక్షం యొక్క గొంతుపై కూడా ఆధారపడి ఉంటుంది. ప్రతిపక్షం బలహీనమైతే ప్రజాస్వామ్యం బలహీనమవుతుందా? అనే ప్రశ్న నేడు కేవలం ఒక రాజకీయ చర్చ కాదు, అది మన దేశ భవిష్యత్తుకు సంబంధించిన మౌలిక ఆందోళన. ఒక భవనానికి పునాదులు ఎంత ముఖ్యమో, ఆ భవనం కూలిపోకుండా అడ్డుకునే సపోర్ట్ పిల్లర్లు కూడా అంతే ముఖ్యం.**



ప్రజాస్వామ్య భవనంలో ప్రతిపక్షం అటువంటి బలమైన స్తంభం. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని తరచుగా అద్దం తో పోలుస్తారు. ప్రభుత్వం తనను తాను అందంగా చూసుకోవడమే కాకుండా, తన ముఖంపై ఉన్న మచ్చలను (లోపాలను) గుర్తించాలంటే ఈ అద్దం స్వచ్ఛంగా, బలంగా ఉండాలి. అధికార పక్షం అధికార మదంతోనో లేదా మెజారిటీ అహంకారంతోనో తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, ఇది తప్పు అని వేలెత్తి చూపించే ధైర్యమే ప్రతిపక్షం. బలమైన ప్రతిపక్షం లేని చోట అధికారం కేంద్రీకృతమై, అది నిరంకుశత్వానికి దారితీస్తుంది. చరిత్రను గమనిస్తే, ఏ దేశంలోనైతే ప్రతిపక్షం మూగబోయిందో, అక్కడ పౌర హక్కులు కాలరాయబడ్డాయి. 1975 నాటి అత్యవసర పరిస్థితి (జుఎవతీస్త్రవఅషఎ) మనకు ఒక చేదు జ్ఞాపకం. అప్పట్లో ప్రతిపక్ష నాయకులను జైలు పాలు చేయడం వల్ల ప్రభుత్వంపై ఎటువంటి నియంత్రణ లేకపోయింది. ఫలితంగా సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులు హరించబడ్డాయి. ఇది మనకు నేర్పిన పాఠం ఒక్కటే అధికార పక్షం ఎంత బలంగా ఉన్నా, దాన్ని నిలదీసే ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్యం ఒక అస్థిపంజరంలా మారుతుంది. ప్రస్తుత రాజకీయాల్లో ప్రతిపక్షాలు ఎందుకు వెనుకబడుతున్నాయి? దీనికి కేవలం అధికార పార్టీ వ్యూహాలే కారణం కాదు. ప్రతిపక్షాల్లో సైద్ధాంతిక స్పష్టత లోపించడం, అంతర్గత కుమ్ములాటలు, ప్రజలతో సంబంధం తెగిపోవడం వంటివి ప్రధాన కారణాలు. అయితే, ఈ బలహీనత వల్ల కలిగే నష్టం కేవలం ఆయా పార్టీలకే కాదు, మొత్తం సమాజానికి. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల్లో లోపాలు ఉన్నా, బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరిగినా అడిగే గొంతు లేకపోతే పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారు. ప్రతి రూపాయికి లెక్క అడిగే ప్రతిపక్షం లేనినాడు అవినీతి వ్యవస్థీకృతం అవుతుంది. చట్టసభలు అంటే అర్థవంతమైన చర్చలకు వేదికలు కావాలి. కానీ నేడు బలహీనమైన ప్రతిపక్షం ఉన్న చోట, బిల్లులు నిమిషాల వ్యవధిలో, ఎటువంటి చర్చా లేకుండా ఆమోదం పొందుతున్నాయి. ఇది చట్టాల నాణ్యతను దెబ్బతీస్తుంది. చర్చ లేని చట్టం ప్రజాస్వామ్యానికి శాపం. ప్రతిపక్షం అంటే కేవలం రాజకీయ ప్రత్యర్థి కాదు, అది గొంతు లేని ప్రజల గొంతుక. మైనారిటీలు, దళితులు, గిరిజనులు మరియు సమాజంలో అట్టడుగున ఉన్నవారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ప్రతిపక్షం



విఫలమైతే, ఆ వర్గాల్లో అసంతృప్తి పెరిగి అది సామాజిక అశాంతికి దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. స్కాండినేవియన్ దేశాలైన నార్వే, స్వీడన్ లేదా జర్మనీ వంటి దేశాల్లో ప్రజాస్వామ్యం ఎందుకు వర్ధిల్లుతోంది అంటే, అక్కడ ప్రతిపక్షం ఇచ్చే సూచనలను ప్రభుత్వం గౌరవిస్తుంది. అక్కడ విమర్శ ను వైరం గా చూడరు. మరోవైపు, వెనిజులా లేదా టర్కీ వంటి దేశాలను చూస్తే, అక్కడ ప్రతిపక్షాలను అణచివేయడం వల్ల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలి, ప్రజాస్వామ్యం పేరుకే మిగిలిపోయింది. భారతదేశంలో కూడా 1990 నుండి 2014 వరకు సంకీర్ణ రాజకీయాల కాలంలో ప్రతిపక్షం చాలా చురుగ్గా ఉండేది. ఆ ఒత్తిడి వల్లే సమాచార హక్కు చట్టం (RTI) వంటి విప్లవాత్మక చట్టాలు వచ్చాయి. అంటే, ప్రతిపక్షం బలంగా ఉన్నప్పుడే ప్రజలకు మేలు చేసే పారదర్శక నిర్ణయాలు వెలువడతాయి.చాలామంది ప్రతిపక్షం అంటే కేవలం అడ్డుపడటం లేదా తిట్టడం అనుకుంటారు. కానీ నిజమైన ప్రతిపక్షం పాత్ర బహుముఖమైనది ప్రభుత్వం చేసే ప్రతి పనిని గమనిస్తూ, తాము అధికారంలో ఉంటే ఆ సమస్యను ఎలా పరిష్కరించేవాళ్ళమో ప్రత్యామ్నాయ ప్రణాళికను ప్రజల ముందు ఉంచాలి. రాజ్యాంగ విలువల ఉల్లంఘన జరిగినప్పుడు కోర్టులను ఆశ్రయించడం, ప్రజలను చైతన్యపరచడం ద్వారా రక్షణ కవచంలా పనిచేయాలి. రోడ్లపైకి వచ్చి పోరాడటం ద్వారా ప్రజల కష్టాలను పాలకులకు కళ్లకు కట్టినట్లు చూపాలి. ఒకే పార్టీ లేదా ఒకే నాయకత్వం సుదీర్ఘకాలం పాటు ఎదురులేకుండా కొనసాగితే, సంస్థల స్వయంప్రతిపత్తి దెబ్బతింటుంది. ఈరోజు మనం చూస్తున్నట్లుగా CBI, ED వంటి దర్యాప్తు సంస్థలు ప్రతిపక్షాలను వేధించడానికి వాడుతున్నారనే ఆరోపణలు పెరగడానికి కారణం సమతుల్యత దెబ్బతినడమే. మీడియా కూడా ప్రభుత్వ ఒత్తిడికి లోనై గోదీ మీడియా గా మారే ప్రమాదం ఉంది. బలమైన ప్రతిపక్షం ఉంటే మీడియాకు కూడా ఒక రకమైన రక్షణ లభిస్తుంది, ఎందుకంటే వారు ప్రత్యామ్నాయ గొంతును వినిపించే ధైర్యం చేస్తారు. నేటి రాజకీయాల్లో మేము చెప్పిందే వేదం అనే ధోరణి పెరిగిపోయింది. రాజకీయ ప్రత్యర్థులను శత్రువులుగా చూసే సంస్కృతి ప్రజాస్వామ్యానికి చేటు. చర్చిద్దాం, విభేదిద్దాం, కానీ గౌరవిద్దాం ఇదే ప్రజాస్వామ్య సూత్రం. ప్రతిపక్ష నాయకులను దేశద్రోహులుగా చిత్రించడం లేదా వారిని వ్యక్తిగతంగా కించపరచడం చర్చా స్థాయిని దిగజారుస్తుంది.

ప్రతిపక్షం తన వైఖరిని కూడా మార్చుకోవాలి. కేవలం ట్విట్టర్ లేదా సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలంటే కేవలం ప్రభుత్వంపై విమర్శలు సరిపోవు, ప్రజల కోసం తాము ఏం చేస్తామో వివరించే దార్శనికత ఉండాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రజలది కీలక పాత్ర. మనం ఓటు వేసేటప్పుడు కేవలం గెలిచే గుర్రం వైపే కాకుండా, సభలో మన గొంతు వినిపించే ప్రతినిధి ఎవరనేది కూడా ఆలోచించా సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలను నమ్మకుండా, వాస్తవా లను గ్రహించాలి. అభివృద్ధికి ప్రతిపక్షం అడ్డుపడుతోం దని పాలకులు చెప్పే మాటలను విశ్లేషించాలి. నిజానికి విమర్శలే అభివృద్ధికి మెరుగులు దిద్దుతాయి. మనం ఎన్నుకున్న ప్రతినిధులను నిలదీయాలి. ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు పౌర సమాజమే (Civil Society) ప్రతిపక్షంగా మారి పోరాడాలి. ముగింపుగా చెప్పాలంటే, ప్రతిపక్షం బలహీనమైతే ప్రజాస్వామ్యం ఖచ్చితంగా బలహీనమవుతుంది. అది ఇంజిన్ లేని రైలు పెట్టె వంటిది. అధికారం అనే ఇంజిన్‌కు బ్రేకులు లాంటిది ప్రతిపక్షం. బ్రేకులు లేని ప్రయాణం ప్రమాదకరం. ప్రజాస్వామ్యం అంటే ఏకాభిప్రాయం కాదు, అది భిన్నాభిప్రాయాల సమాహారం. అధికార పక్షం సూర్యుడు అయితే, ప్రతిపక్షం చంద్రుడు వంటిది. సూర్యుడి వేడిని (అధికార ఉద్ధృతిని) తగ్గించి, సమాజానికి చల్లని నీడను (భద్రతను) ఇచ్చేది ప్రతిపక్షమే. దేశం బాగుండాలంటే బలమైన ప్రభుత్వం ఎంత అవసరమో, దాన్ని గాడిలో పెట్టే అంతకంటే బలమైన ప్రతిపక్షం కూడా అంతే అవసరం. రాజకీయ పార్టీలు మారవచ్చు, నాయకులు మారవచ్చు, కానీ ప్రజాస్వామ్య విలువలు నిలబడాలి. ఆ విలువలను కాపాడే వాచ్‌డాగ్ ప్రతిపక్షమే. ప్రతిపక్షాన్ని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమే. ఎందుకంటే, రేపటి రోజున మన సమస్యపై పోరాడే గొంతు ఆ ప్రతిపక్షమే కావచ్చు. బలమైన ప్రతిపక్షమే ఆరోగ్యకరమైన భారతదేశానికి పునాది.


డా .సూర్యదేవర రామకృష్ణ ,
94907541369

# తాగేవాడు ఒక్కడే.. కానీ ఏడుస్తున్న కుటుంబాలు ఎన్నో!

**మ**ద్యం నేడు ఇది కేవలం ఒక పానీయం కాదు, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలను నింపే కామధేనువు.కానీ, అదే సమయంలో లక్షలాది కుటుంబాల పాలిట కాలయముడు.ఒకవైపు కోట్లాది రూపాయల రాబడి, మరోవైపు ఛిన్నాభిన్నమవుతున్న సామాన్య జీవితాలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) వెల్లడించిన గణాంకాలు వింటే ఎవరికైనా వెన్నులో వణుకు పుట్టక మానదు. భారతదేశంలో సుమారు 16 కోట్ల మంది మద్యం తాగుతుండగా, అందులో 1.5 కోట్ల మంది పూర్తిస్థాయిలో దానికి బానిసలైపోయారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువత ఈ మత్తులో చిక్కుకుపోవడం. గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం, పట్టణాల్లో 32 శాతం పురుషులు క్రమం తప్పకుండా మద్యం సేవిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, రోజుకు సగటున 20 లక్షల లీటర్ల మద్యం గొంతు దిగుతోంది. పండుగలు, వారాంతాల్లో ఈ ప్రవాహం రెట్టింపు అవుతోంది. ఒక సామాన్య మధ్యతరగతి లేదా పేద కుటుంబం తన కష్టార్జితంలో 20 శాతం కేవలం మద్యం కోసమే ఖర్చు చేస్తోందంటే, అది ఆ కుటుంబ ఆర్థిక వెన్నెముకను ఎంతలా దెబ్బతీస్తుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలకు మద్యం అనేది ఒక ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 30,000 కోట్లు, తెలంగాణలో రూ. 25,000 కోట్లు వార్షిక ఆదాయం ఈ వ్యాపారం నుండే వస్తోంది. అంటే రాష్ట్ర మొత్తం రాబడిలో సుమారు 15 నుండి 25 శాతం వాటా మద్యం అమ్మకాలదే. ఈ ఆదాయంపై ఉన్న మక్కువతో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చుకుంటున్నాయి. కానీ ఇక్కడే ఒక విరుద్ధమైన పరిస్థితి నెలకొంది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంతో ప్రజలకు పథకాలు



ఇస్తూ, అదే మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గల్లీ గల్లీకి మద్యం దుకాణాలు విస్తరించడం, అనుమతులు సులభతరం చేయడం వెనుక ఉన్నది కేవలం ఆదాయ కాంక్షేనని స్పష్టమవుతోంది. మద్యం సేవించడం వల్ల కలిగే అనర్థాలు కేవలం హ్యాంగోవర్‌తో ముగిసిపోవు. అది శరీరంలోని ప్రతి అంగాన్ని నిర్వీర్యం చేస్తుంది. మద్యం వల్ల కాలేయం పూర్తిగా దెబ్బతిని మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. జ్ఞాపకశక్తి తగ్గడం, మానసిక అస్థిరత, నిర్ణయాధికారం కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. గ్యాస్ట్రిక్ అల్సర్లు, ప్యాంక్రియాటైటిస్ వంటి సమస్యలు ప్రాణాంతకమవుతున్నాయి.వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వ ఆసుపత్రులలో చేరుతున్న రోగుల్లో 40 శాతం మంది మద్యపాన సంబంధిత వ్యాధులతోనే వస్తున్నారు. ఏడాదికి 2.5 లక్షల మంది మద్యం వల్ల చనిపోవడం అనేది యుద్ధంలో జరిగే ప్రాణనష్టం కంటే దారుణమైనది. మద్యం ప్రభావం కేవలం తాగే వ్యక్తితోనే ఆగిపోదు. అది ఒక చెయిన్ రియాక్షన్ లాంటిది. ఒక వ్యక్తి తాగి ఇంటికి వస్తే, అక్కడ భార్యకు వేధింపులు, పిల్లలకు భయం, తల్లిదండ్రులకు ఆవేదన మిగులుతాయి. మద్యం మత్తులో జరిగే గృహ హింస కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.ఆర్థికంగా చూస్తే, మద్యం సేవించే పేద కుటుంబాల్లో పిల్లల చదువులు ఆగిపోతున్నాయి. పౌష్టికాహారం కరువవుతోంది. రుణాల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో 35 శాతం మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయి. అంటే, తప్పు చేసిన వాడు మాత్రమే కాదు, అమాయక బాటసారులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. ఒకవైపు టీవీల్లో, పత్రికల్లో మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని ప్రకటనలు ఇస్తూనే, మరోవైపు కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టడం ప్రభుత్వాల ద్వంద్వ విధానానికి నిదర్శనం. మద్యం నిషేధం అనేది ఒక రాజకీయ నినాదంగా మారిపోయింది. బీహార్ వంటి రాష్ట్రాల్లో నిషేధం విధించినా, అక్కడ అక్రమ మద్యం (నాటు సారా) ప్రవాహం పెరిగి, నకిలీ మద్యం తాగి వందలాది మంది మరణించడం చూస్తున్నాం. అంటే, కేవలం నిషేధం విధిస్తే సరిపోదు, దాని వెనుక ఉన్న డిమాండ్ ను తగ్గించే దిశగా అడుగులు పడాలి. ఆదాయం పోతుందనే భయంతో ప్రభుత్వాలు ఈ విషయంలో మొక్కుబడి చర్యలకే పరిమితమవుతున్నాయి. ఈ సంక్షోభం నుండి బయటపడటానికి బహుముఖ వ్యూహం అవసరం, మద్యం దుకాణాల పనివేళలను తగ్గించాలి. విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాలకు సమీపంలో దుకాణాలను కచ్చితంగా తొలగించాలి. 21 ఏళ్ల లోపు వారికి మద్యం అమ్మకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేయాలి. పాఠశాల స్థాయి నుండే మద్యం వల్ల కలిగే అనర్థాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి. బాధితుల కోసం ప్రతి జిల్లాలో ఉచిత పునరావాస కేంద్రాలను (Rehabilitation Centers) ఏర్పాటు చేయాలి. కేరళ వంటి రాష్ట్రాలు పర్యాటక రంగం ద్వారా ఆదాయాన్ని పెంచుకున్నాయి. మన రాష్ట్రాలు కూడా ఐటి, తయారీ రంగం మరియు పర్యాటకంపై దృష్టి సారించి మద్యంపై ఆధారపడటాన్ని తగ్గించాలి. ఇది కేవలం ప్రభుత్వం చేయాల్సిన పని కాదు. స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, యువజన సంఘాలు మద్యం వ్యతిరేక ప్రచారాన్ని ఉద్యమంలా చేపట్టాలి.రాష్ట్ర ఖజానా నిండటం ముఖ్యం కాదనలేం, కానీ ఆ నిధులు ప్రజల రక్తం మరియు కన్నీళ్లతో కూడినవి కాకూడదు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే పరమావధిగా పాలకులు ఆలోచించాలి. ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి నిజమైన సంపద. మద్యం రక్కసి బారి నుండి సమాజాన్ని రక్షించకపోతే, రాబోయే తరాలు బలహీనమైన ఆరోగ్యంతో, విచ్ఛిన్నమైన కుటుంబ వ్యవస్థతో పోరాడాల్సి వస్తుంది. ఇప్పటికైనా పాలకులు, ప్రజలు మేల్కోవాలి. మద్యం లేని సమాజం ఒక కల కావచ్చు, కానీ నియంత్రిత మరియు బాధ్యతాయుతమైన సమాజం సాధ్యమే. ప్రభుత్వాలు ఆదాయం వెనుక పరిగెత్తడం ఆపి, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మక్త వెంకటాపూర్ గ్రామాని ఆదర్శ గ్రామం చేస్తా

## మక్తవెంకటాపూర్ గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్

## వార్డు సభ్యులతో కలిసి అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: మక్త వెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మక్తవేంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితి నిధులనుంచి అండర్ డ్రైనేజీ పనులను బుధవారం నాయకులతో కలిసి ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ మక్త వెంకటాపూర్ గ్రామంలో ప్రతి గల్లీకి అండర్ డ్రైనేజ్ వేసి గ్రామాన్ని పరిగి నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,వార్డు సభ్యులు సూర్యనాయక్,హర్యా నాయక్,కిషన్ నాయక్,బుడ్డా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్,రామారావు లాలూ నాయక్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేమ్ నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి11: రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేమ్ నరేందర్ రెడ్డిని బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వేమ్ నరేందర్ రెడ్డికి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం మరియు ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి తమ కృషి అవసరమని బీర్ల అయిలయ్య వేమ్ నరేందర్ రెడ్డిని కోరడం జరిగింది.



## జిల్లా సబ్ కలెక్టర్ ను కలిసిన ముజాహిద్ పూర్ గ్రామ రైతులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సబ్ కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రిందట ఇందిరా గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో భూమిలేని ఎస్సీ కుటుంబాలకు ఇనాం భూములు అందించారని, ఎన్నో సంవత్సరాల నుండి (తరాల) ఇనాం భూములు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని, ఆ భూములను భూ భారతి ద్వారా పట్టాలు ఇప్పించాలని వికారాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ రాజేశ్వరికి వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ గ్రామ సర్పంచ్ దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు,వార్డు సభ్యులు భీంభాస్కర్, గ్రామపంచాయ కారోబర్ యాదయ్య,మాజీ వార్డు సభ్యులు అంబుదాస్,కాకి శివ, గ్రామ రైతులు బాలయ్య అంజిలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## సూర్య--లక్ష్మి పొదుపు సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలను శాలువాలతో సత్కరించిన నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి





11 గండిపేట్ ( క్రైమ్ మిర్రర్ ) నార్సింగి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్య, లక్ష్మి పొదుపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులైన మహిళలను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండేందుకు పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు ఐక్యంగా ముందుకు సాగితే కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్పీ సోనీ ఆధ్వర్యంలో ప్రతి నెల 11వ తేదీన డ్వాక్రా గ్రూప్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా పొదుపు సంఘంలో సభ్యులుగా కొనసాగుతూ మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం సభ్యులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 11:: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్ట్ లైన దేవరకొండ లావణ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు గట్టి కొప్పుల శ్రీనివాస్,జర్నలిస్ట్ ఫెరోజ్,తదితరులు పాల్గొన్నారు.



## సూరారం గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పర్యటన

### పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల మరణించిన పొలం రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కు రాకేష్, రత్న రమేష్ రెడ్డి, బందెల వెంకటేష్, తలరీ రవి సాగర్, రత్న రాజయ్య, బసవ సతీష్, మందోటా రమేష్, మందొాట నరేష్, కొయ్యల రాజబాబు, మల్లారపు శంకర్, తుడిచెర్ల రజిత, దుర్గం బాలమల్లు, బసవ కిష్టయ్య, భూపెల్లి రవితేజ, ఆకుల ప్రశాంత్, పంతంగి సాయి, నాగుల తిరుపతి మరియూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన విజయవంతంగా సేవలు అందిస్తూ రాజ్యసభలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించాలని, రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు





## జలమండలి మేనేజర్ మాజీద్‌ను సన్మానించిన మాజీ కౌన్సిలర్ : కొండకళ్ల రామకృష్ణారెడ్డి

గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ జలమండలి నూతనంగా మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజీద్‌ను మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్‌కుమార్, గంగాధర్, శివగంగ తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మాజీద్ విజయవంతంగా పని చేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని వారు కోరారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# చేవెళ్ల మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం : ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద (9వ వార్డు) మరియు పామెన (8వ వార్డు) ప్రాంతాల్లో నిర్వహించిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లిలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొని ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.... పట్టణం పరిశుభ్రంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల చుట్టూ చెత్త వేయకుండా, చెత్తను మున్సిపల్ సిబ్బంది సూచించిన ప్రదేశాలోనే వేయాలని ఆయన సూచించారు. పారిశుధ్యం మెరుగుపడితే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని, అందుకే ప్రభుత్వం పారిశుధ్యంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్




దేవర సమత, 8వ వార్డు కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల కౌన్సిలర్ బండారు శైలజ, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, డిసిసి అధ్యక్షుడు దేవర వెంకట్ రెడ్డి టిపిసిసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బండారు ఆగి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దావల్గారి శ్రీనివాస్ రెడ్డి, దావల్గారి నరేందర్ రెడ్డి, ఈ గోపాల్, టేకులపల్లి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని పారిశుధ్య కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. వార్డుల్లో రోడ్లు, కాలువలు శుభ్రపరిచే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజలు కూడా పరిశుభ్రతపై అవగాహన కలిగి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు.



# వాహనాల తనిఖీల్లో పోలీసులకు పట్టుబడిన దొంగ

### బంగారు పుస్తెలతాడు,4 జతల దిద్దులు,3జతల వెండి పట్టీలు,రోల్డ్ గోల్డ్ చైన్ స్వాధీనం

### కేసు వివరాలు వెల్లడించిన ఎస్ఐ మోహన్ బాబు



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** వాహనాల తనిఖీలో బాగంగా హుజూర్నగర్ ఎస్సై మోహన్ బాబు , సిబ్బందితో మఠంపల్లి క్రాస్ రోడ్ నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని పట్టుబడి చేసి విచారించగా అతను దొంగగా గుర్తించమని ఎస్ఐ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గోవిందాపురం గ్రామానికి చెందిన కొప్పుల శ్రీకాంత్ తండ్రి ఉప్పలయ్య అనే వ్యక్తి అనుమానాస్పదంగా వ్యవహరించడం గమనించిన పోలీసు వారు అతడిని పట్టుకొని విచారించగా అతని వద్ద కొన్ని బంగారం, వెండి వస్తువులు దొరికినవి వాటి గురించి క్షుణ్ణంగా విచారించగా తాను సుమారు రెండు నెలల క్రితం వెంకట్ నగర్ లోని ఒక ఇంటి నందు బంగారు పుస్తెలతాడు, బంగారు చెవి దిద్దులు, గత వారం రోజుల క్రితం గోవిందపురం లోని ఒక ఇంటి నందు మూడు జతల పట్టీలు మూడు జతల దిద్దులు ఒక రోల్డ్ గోల్డ్ చైన్ ను దొంగిలించినాడని ఒప్పుకున్నాడు, అతని సమాచారం మేరకు అతని వద్ద నుండి ఒక బంగారు పుస్తెలతాడు నాలుగు జతల దిద్దులు, మూడు జతల వెండి పట్టీలు ఒక రోల్డ్ గోల్డ్ చైన్ స్వాధీనం చేసుకుని అతడిని రిమాండ్ కు పంపనయినది.ఇట్టి కొప్పుల శ్రీకాంత్ గతంలో హుజూర్నగర్ , గరిడేపల్లి నందు గంజాయి కేసులో ఉన్నాడు అన్నారు .అంతే కాకుండా ఇతనిపై భార్య కేసు పెట్టగా అది కూడా దర్యాప్తులో ఉన్నదని తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత శాస్త్రవేత్త, ప్రాజెక్టు డైరెక్టర్ ఫర్ ఆకాష్ మిస్సైల్ డి ఆర్ డి ఓ డాక్టర్ చంద్రమౌళి చే జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు కు సత్కారం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ (టి ఎన్ జీ సి ) ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో జిల్లాస్థాయి వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ను నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్నో సృజనాత్మక పర్యావరణ పరిరక్షణకు సంబంధించినటువంటి అనేక ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగినది నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా సమన్వయకర్త ఇనుముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు ఆకాష్ మిస్సైల్ ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆర్ డి ఓ హైదరాబాద్ డాక్టర్ చంద్రమౌళి నేషనల్ గ్రీన్ కాప్ స్ స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం రాజశేఖర్ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆర్ సి ఓ అరుణ కుమారి పాల్గొనడం జరిగినది కార్యక్రమంలో భాగంగా డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ రోజురోజుకీ పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నటువంటి ఈ తరుణంలో ప్లాస్టిక్ వంటి కలుషితాల నుండి పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు బోధపడతాయని ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య కారకులైన జిల్లా సమన్వయకర్త ఎనుముల వెంకటేశ్వర్లు ని ప్రత్యేకంగా అభినందిస్తూ వారి కృషి నీ మెచ్చుకుంటూ వారిని ప్రత్యేకంగా శాలువతో సత్కరించడం జరిగినది

# రంజాన్ స్ఫూర్తి -- సామరస్యాన్ని చాటిన ఇఫ్తార్ విందు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** రంజాన్ మాసం ఆధ్యాత్మికత, సహనం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తున్న నేపథ్యంలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జెఐహెచ్ ప్రధాన కార్యాలయంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డిసిపి (అడ్మిన్) బి. రామానుజం, అడిషనల్ ఎస్పీ (ఇంటెలిజెన్స్) రామోజీ రమేష్ హాజరయ్యారు. రంజాన్ మాసం మనిషిలో ఆత్మశుద్ధి, సేవాభావం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్ర కాలమని వారు పేర్కొన్నారు. సమాజం లో శాంతి, సౌహార్దం, సహనాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు.




అనంతరం అతిథులు ఉపవాసం విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ శాఖ జిల్లా అధికారి ఎండి ముజాహిద్, జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, సెంట్రల్ యూనిట్ అధ్యక్షులు ఇంతియాజ్, ఖమ్మం పౌరసమితి అధ్యక్షులు పులిపాటి ప్రసాద్, ఎంపీజే జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బద్రు నాయక్, దక్షిణ మధ్య రైల్వే మాజీ బోర్డు మెంబర్ మట్టా దుర్గాప్రసాద్, ఐటా కార్యదర్శి ముజీబ్, ఆర్పివి అధ్యక్షులు సంజీవరావు, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కార్యదర్శి రఫీక్, మీడియా కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి, సేవా బ్యాంక్ మేనేజర్ ఎం.డి. రఫీ, ఎంపీజే సభ్యులు అహ్మద్ పాషా, ఖాజా మొహిద్దిన్, అర్షిన్, గౌస్, రజాక్, ఇలియాస్, ఇస్మాయిల్, ఫయాజ్, మతీన్, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన –– ప్రగతి నివేదిక సమావేశంలో సంక్షేమ పథకాలపై అవగాహన..

**రంగారెడ్డి ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** మాడ్గుల మండలం కొలుకులపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఐదవ రోజు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ భట్టు అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, కల్వకుర్తి నియోజకవర్గ నోడల్ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల సాధికారత, విద్యార్థుల విద్యాభివృద్ధి, ప్రజారోగ్యం, తాగునీటి సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ బట్టు అనురాధ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ నెల 24, 25 తేదీలలో మాడ్గులలో నిర్వహించనున్న మహిళల ఆరోగ్య శిబిరాన్ని మహిళలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భట్టు అనురాధ నోడల్ అధికారి కృష్ణారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల



మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టు కిషన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, మండల తహసీల్దార్ వినయ్ సాగర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, వివిధ శాఖల మండల మరియు గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్ మణికొండ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, ఆధ్వర్యంలో సబితమ్మకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, నార్సింగి సర్కిల్ మణికొండ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి ఆధ్వర్యంలో మహిళా నేతలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో సబితమ్మకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా పట్లోళ్ల రూపా రెడ్డి మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒక నిదర్శనమని, వారి మార్గదర్శకత్వంలో మణికొండ పరిధిలో మహిళల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని, ప్రతి మహిళా తన శక్తిని చాటాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మహిళా ఉపాధ్యక్షురాలు ఇందిరా దేవి రెడ్డి, సెక్రటరీ అంజలి, అన్షు, విజయ, బాలమ్మ మరియు నార్సింగి సర్కిల్ మణికొండ పరిధిలోని పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రయోజనం కోసమే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** కొకపేట్ నియోపోలిస్ ప్రాంతంలో అక్రమంగా కంకర క్రషర్లు నడుపుతున్నారంటూ ముఖ్యమంత్రి మేనల్లుడిపై బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఖండించారు. కొకపేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ సంస్థ అన్ని ప్రభుత్వ అనుమతులతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నదని స్పష్టం చేశారు. కొకపేట్ నియోపోలిస్ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని, కంకర క్రషర్లు నడుపుతున్నారనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తమపై చేసిన ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి, అశోక్ యాదవ్, గండయ్య, మైలారం శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు... మంచిదే

**అలాగే కేసులు ఎత్తివేయండి**

**భూదాన భూములపై శ్వేత పత్రం ప్రకటించండి**

**మిగతా లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వండి**

**బిబి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను గుర్తించి , వెలుగుమట్ల లోని భూదాన భూముల లబ్ధిదారులకు ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వడం మంచి నిర్ణయం , అలాగే భూదాన భూముల అంశంలో అరెస్టు కాబడ్డ వారందరి పై కేసులు ఎత్తివేసి , భూదాన భూముల మొత్తం వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలని , మిగతా లబ్ధిదారులకు సైతం ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పి భూదాన భూముల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని , మిగతా లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇ చ్చి న్యాయం చేయాలని కోరారు. వారంతా పేదలు , నిజమైన లబ్ధిదారులు గా భావించారు కాబట్టే అధికారులు ఆ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించుకున్న విషయం స్పష్టంగా అర్థం చేసుకుంటే మరి కేసులు ఎందుకు ,ఆందోళనలు ఎందుకు ? కూల్చివేతలు ఎందుకు ? జరిగాయో వివరించాలని తెలిపారు. ఇతర చోట్ల నుండి వచ్చిన లబ్ధిదారులకు వారి సొంత ప్రాంతాలలోనే ఇళ్లస్థలాలు కేటాయిస్తా మనడం సమంజసంగా లేదన్నారు. వారికి కూడా ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూదాన బోర్డు చైర్మన్ చెప్పున్న దానికి విరుద్ధంగా అధికారులు భూదాన భూముల లెక్కలను తగ్గించి చెప్పటం వెనుక కుట్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. 62 చిల్లర ఎకరాల స్థలాన్ని 31 ఎకరం వరకు కుదించి , ఇదే భూదాన భూమి మొత్తం అనడం భావ్యం కాదన్నారు. అసలు వెలుగుమట్ల లో అది కారులు పేర్కొంటున్న సర్వే నెంబర్లను అనుసరించి మొత్తం భూదాన భూమి ఎంత ఉందని , ప్రవేట్ భూమి ఎంత ఉంది ? ప్రభుత్వ భూమి ఎంత ఉంది ? ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నే కాకుండా మొత్తం రాష్ట్రవ్యాప్తంగా భూదాన భూమి ఎంత ఉంది ? ఎవరెవరి చేతులలో ఎంత భూమి ఉందో ?ఎవరెవరు ఆక్రమించుకున్నారు ? ప్రభుత్వమే తన అవసరాలకు ఎంత ఉంచుకున్నది ? అనే అంశాలపై సమగ్ర వివరాల ను అందించేందుకు గాను శ్వేతా పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెల్లారుజానే అమానుషంగా ఇళ్లు కూల్చి వేత ఘటనలో మద్దతు ప్రకటించిన వారి పై , ప్రశ్నించిన వారి పై , పాత్రికేయుల పై కేసులు నమోదు చేయడం అన్యాయం , వెంటనే కేసులు చేయడంతో పాటు ఈ ఉదంతంలో అతి ఉత్సాహం చూపించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

# మీటర్లు లేకుండా ఐదు సంవత్సరాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేయడం సరికాదు

**మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసిన ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు**



**గండిపేట(క్రైం మిర్రర్):** హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు డివిజన్--18 అధికారులు ప్రజలపై మోయలేని నీటి బిల్లుల బారం మోపుతున్నారని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. నిర్మాణాత్మక పౌర భాగస్వామ్యం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెడుతూ సామాజిక, రాజకీయ సంబంధాల స్థితి స్థాపక సమాజాన్ని నిర్మించడానికి అంకితమైన విధి విధానం నిర్వహించడానికి ఆవిర్భవించిన స్వచ్ఛంద సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ అన్నారు. ఈ మేరకు బుధవారం మాన వహక్కుల రక్షణ చట్టం 1993లోని సెక్షన్ 12 కింద తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయడం జరిగిందన్నారు. ముందస్తు నోటీసులు, విచారణ, పాదర్శక మీటర్ ధృవీకరణ లేదా స్పష్టమైన బిల్లింగ్ రికార్డులు లేకుండా దాదాపు ఐదు సంవత్సరాల కాలానికి పునరావృత్త నీటి బిల్లులు డిమాండ్లను మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ నివాసితులకు జారీ చేశారన్నారు. 2019కి ముందు గ్రామ పంచాయతీ బల్క్ సరఫరా వ్యవస్థ కింద మంజూరు చేయబడ్డాయి, సంబంధిత అధికారులు అనేక సంవత్సరాలుగా నివాసితులకు సాధారణ నెలవారీ లేదా అవస్తన బిల్లులు జారీ చేయలేదన్నారు. అయితే అక్టోబర్ 2025లో అకస్మాత్తుగా ఒకేసారి బకాయిలు చెల్లించాలని డిమాండ్ రావడమూ వెనువెంటనే చెల్లింపు చేయకపోతే నీటి సరఫరాను నిలిపివేస్తామని, పునారావృత్త నీటి చార్జీలను కట్టమని ఏకపక్షంగా ఒత్తిడి చేయడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద హామీ ఇవ్వడిన జీవించే ప్రాథమిక హక్కులో తాగునీటిని పొందే హక్కుకు భంగా కలిగిస్తుందన్నారు. ఈ రికవరీ పద్ధతి సహజ న్యాయం సూత్రాలను ఉల్లంఘిసుదని, ఈ విషయాలని కమిషన్ ముందు ఉంచడం, బలవంతపు రికవరీ చర్యలను నిరోధించడానికి మధ్యంతర ఉపశమనం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు.

## చలో బాడంగ్ పేట్ యుద్ధభేరి వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన బీఎస్పీ నాయకులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రంగారెడ్డి జిల్లాలో మార్చి 15 ఆదివారం సాయంత్రం 5 గంటల జరిగే చలో బాడంగ్ పేట్ యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్ ను బిఎస్పి పార్టీ పరిగి నియోజకవర్గం ఇన్చార్జి దండు వెంకట్ నాయకులతో కలిసి కుల్కచర్ల మండల కేంద్రంలో బుధవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాధి పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం జన్మదినాన్ని మార్చి 15 ను బహుజనుల పండుగ దినంగా ఆరోజు భారీ బహిరంగ సభ యుద్ధభేరి నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ దేశాన్ని మనువాదులు ధనవంతులే కాదు నిరుపేదలు నిరక్షరాసులు అంటరాని వారు అణిచివేతకు అత్యాచారానికి గురవుతున్న వారు కూడా ఈ దేశాన్ని పాలించగలరని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అడుగుజాడలలో నడిచి బిఎస్పి పార్టీ పెట్టి జాతీయ పార్టీగా మార్చి, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో చివరిగా ఉన్న చమార్ కులస్తురాలైన బెహెన్జీ కుమారి మాయావతిని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసి అంబేద్కర్ సిద్ధాంతంతో ఏదైనా సాధ్యం అని నిరూపించిన నిరంతర రాజకీయ మాంత్రికుడు మన్నెవార్ కాన్సిరాం గారని,ఆయన జన్మదినం బహుజనుల పండుగ దినం జరపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు రాజు, నాగని మహేష్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కల్తీ అల్లవెల్లులి పేస్ట్ తయారీ కేంద్రాలపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల దాడులు





**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కల్తీ అల్లవెల్లులి పేస్ట్ తయారు చేస్తున్న కేంద్రాలపై దాడులు చేశారు. బుధవారం ఉదయం రెండు కేంద్రాలపై దాడులు చేసి అక్రమంగా నిల్వ చేసిన వాటిని సీజ్ చేశారు. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఆలీనగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ జియావుద్దీన్(45) సెవన్ కుక్స్ పేరుతో, సుబాన్ కాలనీలో మహ్మద్ మాజహర్ ఆలీ(47) అర్జున్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఎటువంటి నిబంధనలు, శుభ్రత పాటించకుండా, అపరిశుభ్రమైన వాతావరణంలో పాడైపోయిన వెల్లులి పాయలు తీసుకువచ్చి వాటిలో ప్రమాదకరమైన కెమిక్స్ కలిపి అల్లం వెల్లులి పేస్ట్ తయారు చేసి లోకల్ షాప్స్, హైదరాబాద్‌లోని వివిధ షాప్స్ వారికి అమ్ముతున్నారన్నారు. సెవన్ కుక్స్ షాపులో నిండుగా ఉన్న 12 చిన్న డ్రమ్స్‌లో నాణ్యత లేని అల్లం పేస్ట్, ఐదు కాటన్లలో అరకిలో అల్లంపేస్ట్ డబ్బాలు, ఎటువంటి లేబుల్స్ లేకుండా ఉన్న ఏడు కుక్స్ పేరు మీద ఉన్న లేబల్స్--200(మొత్తం 510 కేజీలు), అలాగే అర్జున్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి నిండుగా ఉన్న నాలుగు చిన్న డ్రమ్స్‌లో నాణ్యత లేని అల్లం పేస్ట్, ఒక కాటన్‌లో ఐదు కేజీల డబ్బాలు--5, బ్లాక్ గోల్డ్ సై ?పసెస పేరు మీద ఉన్న లేబల్స్--2కేజీ, అల్లంపేస్ట్ తేకుగ రావడానికి వాడే ఎక్స్‌జన్ గమ్ పౌడర్ 1.5 కేజీ(మొత్తం 165 కేజీ) గల వాటిని స్వాధీనం పరచుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వెల్మజాల జిపఉపాలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు అందచేసిన హెల్పింగ్ సొసైటీ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో జిల్లా వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్,రచయిత సంగి సతీష్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గ్రామ ఉపసర్పంచ్ కచ్చిగాళ్ల మహేందర్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టంతో చదువుకోవాలని కష్టంగా బావించకూడదని మంచిగా చదువుకుని మంచి స్థాయికి చేరుకోవాలని వారు స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శాస్త్రిపురంలో 'హైడ్రా' బోర్డుకే ఎసరు!

**రూ. 6 కోట్ల పార్కు స్థలం కబ్జా.. రాత్రికి రాత్రే రేకుల ప్రహరీ**

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** అధికారుల పర్యవేక్షణ లోపించిందో లేక కబ్జాదారుల తెగింపు పెరిగిందో కానీ, అత్తాపూర్ సర్కిల్ లో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోంది. శాస్త్రిపురం హౌసింగ్ సొసైటీ కాలనీలో సుమారు రూ. 6 కోట్ల విలువైన పార్కు స్థలాన్ని భూ కబ్జాదారులు ఆక్రమించుకున్నారు. గతంలో హైడ్రా అధికారులు కూల్చివేసిన చోటే మళ్ళీ అక్రమ నిర్మాణాలు వెలియడం స్థానికంగా కలకలం రేపుతోంది.గతంలో ఈ పార్కు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా, ఫిర్యాదుల మేరకు హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. అప్పట్లో అక్రమంగా నిర్మించిన ప్రహరీని కూల్చివేసి, ఆ స్థలం ప్రభుత్వానిదని స్పష్టం చేస్తూ అక్కడ ఒక హైడ్రా బోర్డును ఏర్పాటు చేశారు. చుట్టూ రక్షణ గోడను కూడా నిర్మించారు. అయితే, ప్రస్తుతం భూకాసురులు బరితెగించి ఆ ప్రభుత్వ బోర్డును పూర్తిగా తొలగించారు. ఆ స్థలంలో రాత్రికి రాత్రే రేకులతో ప్రహరీ ఏర్పాటు చేసి కబ్జా చేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి హైడ్రా అధికారులు వెంటనే స్పందించి, ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాన్ని కాపాడాలని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**842 మందికి రూ.8.42 కోట్ల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**



**గండిపేట : ( క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నేడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 842 మంది లబ్ధిదారులకు రూ.8 కోట్ల 42 లక్షల 97 వేల 672 రూపాయల విలువైన చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బొమ్మ రాములు, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కళ్లెం లక్ష్మారెడ్డి, నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఎస్సై శ్రీనివాస్

**అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్, విక్రయాలు చేస్తున్న వారిపై కేసు నమోదు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కాటారం మండల కేంద్రంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లలో ఫిల్లింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న పలువురు పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కడవాస రాజకుమార్ గారేపల్లిలో ఉంటూ గ్యాస్ ఫిల్లింగ్చేస్తూ అక్రమ దందా కు పాల్పడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేయగా గ్యాస్ ఫిల్లింగ్ చేసే యంత్రం, 3గ్యాస్ సిలిండర్స్ లభించాయి.. అలాగే గారేపల్లిలో సుధాకర్, రమేష్ అనే యువకులు గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న అతడి వద్ద కొనుగోలు చేసి సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతూ దందా సాగిస్తుండడంతో వారి వద్ద నుంచి నాలుగు సిలిండర్లను సాధన చేసుకొని పై ముగ్గురిపై కేసు నమోదు చేయడమైనది. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ గ్యాస్ కొరతను సాకుగా చూపి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. పశ్చిమాసియా సంక్షోభం వల్ల వాణిజ్య సిలిండర్ల సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పటికీ, గృహ అవసరాలకు సరిపడా స్టాక్ ఉందని, ధరలు పెంచేవారిపై కఠిన నిఘా ఉంచామని హెచ్చరించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు






# ఇప్పటి దాకా ఒక లెక్క... ఇక నుంచి మరో లెక్క: ఎమ్మెల్యే జీఎంఆర్

- కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఇఫ్తార్ విందు
- మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే
- పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన కెసిఆర్
- గత రెండేళ్లలో అభివృద్ధి లేదని కాంగ్రెస్‌పై విమర్శలు
- ఇళ్ల పట్టాలు రద్దు చేస్తే ఉద్యమం తప్పదు హెచ్చరిక
- డబుల్ బెడ్ రూమ్ నివాసితుల సమస్యలకు బిఆర్ఎస్ అండ

పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 11: గత రెండేళ్లలో పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. ఇప్పటి దాకా ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క ఉంటుందని ఆయన అన్నారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో ఉన్న కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఫేస్--2 కాలనీలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆధునిక వసతులతో అత్యంత ఖరీదైన ప్రాంతంలో నిరుపేదల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన ప్రత్యక్ష దైవం కెసిఆర్ అని కొనియాడారు. నాడు కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్దగా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం కేటాయించిన 475 కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఇళ్లల్లో నివాసం ఉండడం లేదంటూ సాకులు చూపుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను రద్దు చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మతపరమైన ప్రార్థనా స్థలాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన అండగా ఉంటుందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నివాసితుల సమస్యల పరిష్కారానికి పూర్తిగా సహకరిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.



## ఢిల్లీకి ఏటిఎంగా మారిన తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్

గండిపేట్ : (క్రైమ్ మిర్రర్) : ఢిల్లీకి ఏటీఎంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ అన్నారు. కోకాపేట్ భాగ్యలక్ష్మి మినరల్స్ క్రషర్ ప్లాంట్‌ను బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ బుధవారం పరిశీలించింది. పది ఎకరాలు లీజుకు తీసుకోని 17 ఎకరాల్లో తవ్వకాలు జరుపుతుందని మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నుంచి కేవలం 10 ఎకరాలకు మాత్రమే లీజు తీసుకుని, ఏకంగా 17 ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా మైనింగ్ చేశారు. ఈ క్రషర్ కంపెనీ సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మేనల్లుడికి చెందినదేనని ఆయన అన్నారు. అధికార పార్టీ అండదండలతోనే ఈ అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ధ్వజమెత్తారు. ఈ అక్రమ మైనింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ నిజనిర్ధారణ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రవణ్‌తో పాటు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక సీనియర్ నాయకుడు నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి , రాజేంద్రనగర్ కాన్స్టెన్సీ మైనారిటీ అధ్యక్షుడు ముక్తార్, వెంకటేష్, మాజీ సర్పంచి విట్టల్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, మల్లేష్, గణేష్ రెడ్డి, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్, చిరంజీవి, కృష్ణ, సంతోష్, రాజు, వర్ధన్ మైపాల్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

ముస్లిం సోదరులకు ఈద్ కా తోఫాను పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 11 (క్రైమ్ మిర్రర్) : రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంబెడ్కర్ నగర్‌లోని జామా మసీద్-ఎ-మొహమ్మదియా వద్ద పంపిణీ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి .జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నె రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్, కయ్యుమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో అయిటిపాముల శ్రావణ్ కుమార్


క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో అత్యవసర విద్యుత్ అంతరాయం జరిగితే వెంటనే స్పందించిన వార్డు సభ్యుడు అయిటిపాముల శ్రావణ్ కుమార్ దగ్గరుండి మరమ్మతులు చేపించి గ్రామీణ ప్రజలకు తనని స్వార్థ సేవలు అందించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజలు అయిటిపాముల శ్రావణ్ కుమార్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## రంజాన్ సమయంలో కలుషిత నీరుపై అధికారుపై మండిపాటు

కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్





గండిపేట(క్రైం మిర్రర్): కిస్మత్‌పూర్ డివిజన్ పరిధిలోని దర్గాఖలీజ్‌ఖాన్ ప్రాంతంలో ప్రజలకు సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితంగా వస్తుండటంపై కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హిమాయత్‌సాగర్ వద్ద నీటిని శుద్ధి చేసే యంత్రాలు సరిగ్గా పని చేయకపోవడం వల్ల గత నెల రోజులుగా ప్రజలకు కలుషిత నీరు సరఫరా అవుతుందన్నారు. ఈ సమస్య గురించి స్థానికులు ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన కూడా ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతున్న సమయంలో ఈ ప్రాంతంలో ఎక్కువగా ముస్లీం సోదరులు నివసిస్తున్నారని, ఉపవాసం(పాస్టింగ్) పాటించే ఈ పవిత్ర కాలంలో వారికి శుద్ధమైన త్రాగునీరు అందకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఉపవాస సమయంలో ఇఫ్తార్, సహరీ సమయంలో స్వచ్ఛమైన నీరు ఎంతో అవసరమని, ఇలాంటి సమయంలో కలుషిత నీరు రావడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. కలుషిత నీరు రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేస్తూ వెంటనే హిమాయత్‌సాగర్‌లోని నీటి శుద్ధి యంత్రాలను మరమ్మతు చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## బాలానగర్‌లో రోడ్డు ప్రమాదం: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బాలానగర్, మార్చి 11 (క్రైమ్ మిర్రర్) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలనీకి చెందిన చిట్టిపల్లి అరుణకుమార్, మార్చి 9వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో బాలానగర్ నుండి తన నివాసానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బాలానగర్ హెచ్ఏఎల్ గేటు వద్దకు చేరుకోగానే, అక్కడ నిర్లక్ష్యంగా అతివేగంగా కుడి వైపు నుంచి వచ్చిన కారు (టీ24జు1285) ఢీకొనగా, అరుణకుమార్ రోడ్ పై పడటంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అరుణకుమార్ ను, స్థానికులు వెంటనే అతనిని చికిత్స నిమిత్తం మెడిటెక్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ బుధవారం ఉదయం 3:40 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



# అత్తాపూర్‌లో ఉద్రిక్తత

### ప్రభుత్వ భూమిని స్వాధీనంలో తీసుకుంటాం-- హైడ్రార కమిషనర్ రంగనాథ్

గండిపేట(క్రైం మిర్రర్): అత్తాపూర్ డివిజన్ పరిధిలోని రాంబాగ్ శివాలయం మధ్యన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలంటూ స్థానికులు భారీ స్థాయిలో బుధవారం ఉదయం ధర్నాకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగ ప్రవేశం చేసి ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న కబ్జాల తీరును పరిశీలించారు. ఎంతటి వారైనా సరే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వెంటనే సదరు భూమిని స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్న అనంతగిరి శివాలయం ముందు భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి 354/1 సర్వే నెంబర్‌లో ఉన్న ఎకరన్నర విలువైన భూమిని కొందరు మతం ముసుగులో కబ్జా చేస్తున్నారని గత రెండు రోజులుగా స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీసులకు పిర్యాదు చేశారు. కానీ ఈ విషయంలో అధికారులు సరైన దిశలో కఠినమైన చర్యలు తీసుకోవడం లేదంటూ ఆరోపిస్తూ అత్తాపూర్, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో శివాలయం ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు. కొందరు కోర్టు ఆర్డర్ తమకు అనుకూలంగా ఉందన్న ముసుగులో ఎలాంటి ఆధారం లేకుండా కబ్జా చేస్తున్న ఎందుకు




అధికారయంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని స్థానికులు ప్రశ్నించారు. ఈ ధర్నా ఉదతకు దారి తీయడంతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా ప్రకటంలోకి దిగి సంఘటన స్థలానికి వచ్చారు. వాస్తవానికి 354/1 సర్వే నెంబర్‌లో భూబికి సంబంధించిన వివాద విషయాన్ని పరిశీలించి కలెక్టర్ విచక్షణాధికారం మేరకు నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఒక సూచన ఇచ్చిందన్నారు. ఈ ఆర్డర్ ఇచ్చి నెలన్నర రోజులు కాకముందే కొందరు సిక్కు మతస్తులు తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందంటూ ఈ విధంగా కబ్జా చేస్తున్నారో స్థానికులు రంగనాథ్‌కు వివరించారు. అదే సమయంలో గురుద్వార్ ప్రబంధక్ కమిటీచెందిన కొంతమంది సభ్యులతో రంగనాథ్ మాట్లాడి విషయం తెలుసుకున్నారు. సదరు భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదని కబ్జాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకోవడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో ఎలంటి పక్షపాతాలకు తావుండదని ఆయన స్పష్టం చేశారు. అసలు హైడ్రా ఉన్నది భూములను కాపాడటానికి ఆ విషయంలో ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని కరాఖండిగా చెప్పారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సంఘటన స్థలానికి చేరుకోని ప్రభుత్వ భూమిని కాపాడడానికని అధికారులు సత్వరం చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్తానిక ప్రాంతాల ప్రజలు, యువకులు, నాయకులు, అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 12-6-2026


# సిఎంకు పేదల భూములు లాక్కోవడమే తెలుసు




## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## బాధితులకు భరోసా కల్పించిన బిఆర్ఎస్ నేతలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** హనుమాన్ నగర్ ప్రజల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ మండలం హనుమాన్ నగర్ బస్తీవాసులకు అండగా భరోసా కల్పిస్తూ ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రరెడ్డి హాజరై మాట్లాడారు...నాలుగు ఏళ్ల కింద వస్తే కెసిఆర్ తో చర్చించి మీకు న్యాయం చేస్తుండే అని . ఇప్పటికైనా ఏం కాదని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హనుమాన్ నగర్ భూములను లాక్కొని వేలం వేసి అమ్ముకొని సొము చేసుకోవాలని ప్రభుత్వం చూస్తుందని రాబోయేది మన ప్రభుత్వమేనని ధైర్యంగా ఉండాలని మీకు పట్టాలు ఇచ్చే విధంగా సీఎంకు లెటర్ రాస్తానని మీ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి కి రంగారెడ్డి జిల్లా మీద కన్ను పడిందని ఎక్కడ చూసిన భూములు అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడన్నారు. పేదల భూములను లాక్కుటుంటే వాళ్లు పడుతున్న బాధను చూస్తే కంట్లో నుండి నీళ్ళు వస్తున్నాయని అన్నారు. హనుమాన్ నగర్ కు ఇంద్రన్న కుటుంబం అండగా ఉంటుందన్నారు. మాకు ప్రజల అభివృద్ధి పైనే ధ్యాస ఉంటుంది తప్ప సీఎం రేవంత్ రెడ్డి మీ లాగా పేదల భూములు లాక్కోవాలి వాళ్ళ బతుకులను రోడ్డు పాలు చేయాలని మాకు ఉండదన్నారు.అంతకు ముందు రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాజేంద్రనగర్ కు శని దాపరించిందని పేదలగుడిసెలు ఎక్కడ ఉన్నాయి వాళ్ళని ఎట్లా పంపించాలి ఇదే ద్యాస తప్ప మరొకటి లేదని కార్తీక్ రెడ్డి మండిపడ్డారు. భూములను వేలం వేసి అమ్ముకొని కోట్లు సంపాదించుకోవాలని ప్రభుత్వం చూస్తుందని పేదలకు ఎట్లా పట్టాలు ఇయ్యాలి వాళ్ళ జీవితాలను ఎలా బాగు చేయాలనది వదిలేసి జెసిబి, అధికారులను పెట్టి పేదలను పంపించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేదలకు ఆపద వస్తే స్థానిక ఎమ్మెల్యే అండగా ఉండాలి కానీ సీఎం రేవంత్ రెడ్డి తో జతకలసి దోపిడికి పాల్పడుతున్నారని రాబోయే రోజుల్లో రాజకీయంగా కర్మ ఫలం అనుభవించడం తప్పదన్నారు. కాలనీవాసులు నారాయణస్వామి, నాయకులు కోలాన్ సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, దుర్గేష్, మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, నోముల రాము యాదవ్, రాజేష్ యాదవ్, యాదయ్య, కొంపల్లి జగదీష్ నేత, తిరుపతి రెడ్డి, సూర్యం, మైసిరెడ్డి, భూదేవి, అరుణ, ఏర్వసరితా మహేష్ నేత, నాగేష్, విజయ్, ప్రవీణ్, మహేష్ రెడ్డి, గంజి రాజు నేత, సునీల్ పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

## యూరియా బుకింగ్ యాప్ ను తక్షణం రద్దు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



**భూదాన్ పోచంపల్లి, మార్చి 11(క్రైమ్ మిర్రర్):** యాసంగికి సంబంధించిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పోచంపల్లి మండలం పరిధిలోని భీమనపల్లి గ్రామంలో ఇంటింటికీ సిపిఎం కార్యక్రమంలో భాగంగా సిపిఎం నాయకత్వం కలిసి ఇంటింటికి తిరుగి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఐదు పంటలకు గాను రెండు పంటలకు మాత్రమే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి మిగతా మూడు పంటలకు డబ్బులు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. యాసంగి సీజన్ పూర్తయి మరికొద్ది రోజుల్లో కోతలు కూడా రాబోతున్నాయని కానీ ప్రభుత్వము నేటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని అన్నారు. ప్రభుత్వ పంట సహాయం అందగా పెట్టుబడి కోసము అనేకమంది రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుండి అప్పులు తెచ్చుకొని నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మరో మారు రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల చీకటి రోజులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ హామీ ప్రకారం తక్షణమే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. మరోపక్క యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అరికడతామని చెప్పి యూరియా బుకింగ్ యాప్ ను తేవడం వల్ల రైతాంగం నానా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ సాంకేతిక సమస్యలు, స్మార్ట్ ఫోన్ల కొరత, నెలరోజుల నిబంధన వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. యాప్ లో ఓటిపి రాకపోవడం, స్టాక్ ఉన్న చూపించకపోవడం, ఒకసారి బుక్ చేసుకుంటే మళ్ళీ నెల రోజుల వరకు అవకాశం లేకపోవడం, బుకింగ్ ఐదు నిమిషాలలో అయిపోవడం వల్ల రైతులు పంటలకు సకాలంలో యూరియా అందించ లేక చేలన్నీ ఎర్రగా మారి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని అన్నారు. మరో పక్క రాష్ట్రంలో రైతాంగంలో చాలా మంది నిరక్షరాస్యులు గా ఉండడం, చిన్న సన్న కారు రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేకపోవడం స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, కౌలు రైతులు కూడా భూ యజమాని ఓటీపీని చెప్పడం పోవడం వల్ల నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బుకింగ్ యాప్ ను రద్దుచేసి పాత పద్ధతుల్లో యూరియాను రైతులకు అందించాలని నర్సింహ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు కలుకూరి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, నాయకులు ఉప్పునూతల యాదగిరి, చెరుకు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి ఫౌండేషన్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**సంస్థాన్ నారాయణపూరశీ, మార్చి 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలం గుడిమల్కాపురం: కస్తూరి ఫౌండేషన్ సహకారంతో సంస్థాన్ నారాయణపూర్ మండలం గుడిమల్కాపురం గ్రామంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జాయింట్ రీబాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సామాజిక సేవా భావంతో ఎప్పటికప్పుడు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న అంతటి ధనరాజ్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా అంతటి ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామంలో విద్యాభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చిత్ర సేన రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్, సంపంగి ఇద్దయ్య, సాహెబ్, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి

రాయచోటి,: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా

రాయచోటిలో ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చన్నారు. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ప్రభుత్వం ఈ అవకాశం ఇచ్చిందని చెప్పారు. పల్లె వెలుగు, అల్ట్రా ప్లలె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా 6.42 లక్షల మంది పదో తరగతి విద్యార్థులు 3,415 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. వారు ఆర్టీసీ బస్సు ఎక్కి హాల్‌టికెట్ చూపితే సరిపోతుంది. ఇప్పటికే ఆర్టీసీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం. విద్యార్థులు ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకునేలా బస్సులు అందుబాటులో ఉంచాలని, వారు చేయి ఎత్తినచోట కచ్చితంగా నిలిపి ఎక్కించుకోవాలని స్పష్టం చేశాం.

# రాజ్యాంగాన్ని ఖననం చేసిన తెలంగాణ స్పీకర్

## కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్



**ఎల్బీనగర్ మార్చ్ 11, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎమ్మెల్యేలు దానం నాగేందర్,కడియం శ్రీహరి పార్టీ ఫిరాయింపుల కేసులో శాసనసభ స్పీకర్ క్లీన్ చీట్ ఇవ్వడం చూస్తే రాజ్యాంగాన్ని ఖననం చేసినట్లుగా ఉన్నాదని భారతీయ జనతా పార్టీ కొత్తపేట్ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ అన్నారు.ఈ తీర్పు ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి,ఆరు నెలల్లోనే పార్టీ మారి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం ఎన్నికల కమిషన్ అందజేసిన బీ ఫారం ఉన్నదని, అలాగే రాష్ట్ర ప్రజలందరూ ప్రత్యక్షంగా చూశారని ఇంత నగ్నసత్యం కళ్లెదుటే ఉన్నా,అది పార్టీ ఫిరాయింపు కాదని స్పీకర్ తీర్పునివ్వడం విస్మయపరుస్తోంది.ఇది ఖచ్చితంగా ప్రజాతీర్పును,ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే తప్ప ఇంకేమి లేదన్నారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తరపున ప్రచారం చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పూర్తిగా అన్యాయమని రాజేష్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు విసిగిపోయారని, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని నేడు మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇంత బహిరంగంగా ఉల్లంఘిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమి సమాధానం చెబుతారన్నారు అని మంచి రాజేష్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని రక్షిస్తామని ప్రగల్భాలు పలికే మీరు, మీ పార్టీ నేత చేసిన ఈ ఫిరాయింపును కాపాడేలా వచ్చిన ఈ తీర్పును ఎలా సమర్థిస్తారని,ఈ తీర్పు రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తీరని అవమానమని దిన్ని భారతీయ జనతా పార్టీ ఈ తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.



# కెపిహెచ్బిలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచారం

## విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసిన కూకట్ పల్లి పోలీసులు, ఏ హెచ్ టి యు బృందం

మసాజ్ సెంటర్లలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు కఠిన చర్యలు తప్పవు

కూకట్ పల్లి, మార్చి 11 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి భాగ్యనగర్‌లోని చార్మ్ బ్యూటీ స్పా నుండి, స్పా సేవల ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్ పల్లి పోలీసులు, ఏ హెచ్ టి యు బృందం సోదాలు నిర్వహించారు. ఈ దాడిలో రిసెప్షన్ కౌంటర్ వద్ద ఇద్దరు మహిళలు, ఒక పురుషుడిని (నిర్వాహకులను) పట్టుకొని గదులలో సోదాలు నిర్వహించగా ఆరుగురు మహిళ బాధితులను, ఒక విటుడిని పట్టుకున్నారు. సంఘటన స్థలం నుండి నాలుగు స్మార్ట్ మొబైల్ లు, రూ. 9100 నగదు, ఏడు ఖండం లను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టారు. స్పా లేదా వెల్‌నెస్ సేవల ముసుగులో వ్యభిచారం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని కూకట్‌పల్లి పోలీసులు స్పా, మసాజ్ సెంటర్ యజమానులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. అన్ని స్పా, మసాజ్ సెంటర్ యజమానులు సంబంధిత అధికారుల నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు, ఇతర అవసరమైన ధృవపత్రాలను కలిగి ఉండాలని ఆదేశించారు. ఏదైనా స్పా లేదా మసాజ్ సెంటర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు లేదా చెల్లుబాటు అయ్యే అనుమతులు, ధృవపత్రాలు లేకుండా పనిచేస్తున్నట్లు తేలితే, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. సంబంధిత విభాగాల ద్వారా సంస్థలను మూసివేస్తారు.స్పాలు, మసాజ్ సెంటర్లు, లాడ్జీలు లేదా ఇతర సంస్థలలో అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని కూకట్‌పల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, మార్చి 11 (క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గణేష్ నగర్ పరిధిలోని పద్మనగర్ ఫేస్ – 1, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అకోడే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వారి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళ అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి .జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్, కయ్యుమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలు దొంగలిస్తున్న మహిళపై అనుమానితుల షీట్ ఓపెన్

గండిపేట(క్రైం మిర్రర్): ఫంక్షన్‌హాల్స్‌లో బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న మహిళపై అనుమానితుల షీట్ ఓపెన్ చేసినట్లు మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ వెల్లడించారు. బండ్లగూడలోని ఎర్రకుంట ప్రాంతానికి చెందిన షేక్ షాహీన్‌బేగం జనవరి నెలలో సిటీ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో 50 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగతనం చేసిందన్నారు. ఆమె ఫంక్షన్‌హాల్‌లను ఎంచుకోని ఆహ్వానితురాలిగా ప్రవేశించి కుర్చీలపై ఉంచిన హ్యాండ్ బ్యాగులను దొంగలించి విలువైన వస్తువులు ఉన్న బ్యాగులను లక్ష్యంగా చేసుకోని దొంగలిస్తుందన్నారు. గతంలో ఆమె తన భర్త హత్య కేసులో పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో జీవిత ఖైదు విధించబడిందన్నారు.




# నకిలీ పత్రాలను సృష్టించి 400 గజాల స్థలాన్ని మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు

**ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించాము**

**వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి**

**ఎల్బీనగర్ మార్చ్ 11, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని మునగనూరు గ్రామంలో సర్వేనెంబర్ 60, 74, 75, మరియు 76 లో గరిమెళ్ళ కామేశ్వరరావు కు చెందిన 400 గజాల ఖాళి స్థలాన్ని సూర్య అనే వ్యక్తి ముప్పల్లా సుజాత కు, నకిలీ పత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించాడు. 400 గజాల స్థలం ఓనర్ గరిమెళ్ళ కామేశ్వరరావు బ్రతికి ఉండగానే అతను చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారు అని వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇందులో ఎనిమిది మంది నిందితులు వల్లాల ప్రేమ్ కుమార్(గతంలో 10 కేసులలో నిందితుడు), కోట్ల నాగేంద్ర ప్రసాద్(గతంలో 8 కేసులలో నిందితుడు), ఎల్మాటి సుకుమార్ రెడ్డి(గతంలో మూడు కేసులలో నిందితుడు), ఇందుర్తి కృష్ణారెడ్డి, ముప్పాళ్ళ సుజాత, నల్లవెల్లి బాలమణి, తలాటి సులోచన, సూర్య అనే ఎనిమిది మంది నిందితులు కలసి ఈ రిజిస్ట్రేషన్ చేయించారు, ఇందులో ఏ 5 గా ఉన్న ప్రధాన నిందితుడు సూర్య పరారీలో ఉన్నాడు. గరిమెళ్ళ కామేశ్వరరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసాము అని ఏసిపి అన్నారు. ఎనిమిది మంది నిందితులలో ఏడుగురిని అరెస్టు చేసి క్రైమ్ నెంబర్ 395/2026, యు.స 338,336(3),340(2),316(2),318(4), ర్. డబ్ల్యూ 61(2) బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని కాశిరెడ్డి తెలిపారు. 2010 ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు ఒకసారి మీరు ఈ.సీలు చెక్ చేసుకుని అప్రమత్తంగా ఉండాలి అని ఏసిపి ప్రజలకు సూచించారు. నిందితుల వద్ద 5 మొబైల్ ఫోన్ లు, ఒక లాప్టాప్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 645 టు 1987 లను సీజ్ చేశాము, ఈ కేసులో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ టి మహేష్ గౌడ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ డి నాగరాజు చాకచక్యంగా నిందితులను అరెస్టు చేశారు అని వారిని ఏసిపి కాశిరెడ్డి అభినందించారు.

# హైదరాబాద్‌లో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ కొరత...

**ఇబ్బందులలో హాస్టల్ నిర్వాహకులు..**

**ప్రభుత్వ జోక్యం కోరిన ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్..**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** హైదరాబాద్ నగరంలో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వేలాది హాస్టల్ నిర్వాహకులు, లక్షలాది మంది అతిథులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ రాష్ట్ర ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ (టీఎస్ఐటి సిహెచ్ఏ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంపై అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాతా కరుణాకర్ మాట్లాడుతూ.. సమస్య తీవ్రతను వివరించారు. హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 11 వేల హాస్టళ్లు ఉండగా, వాటిలో దాదాపు 10 లక్షల మంది అతిథులు నివసిస్తున్నారని తెలిపారు. అయితే అంతర్జాతీయంగా అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు . గ్యాస్ డీలర్లు ఇప్పటికే సుమారు 35 శాతం ధర పెంచినప్పటికీ, నిన్నటి నుంచి సరఫరాను పూర్తిగా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణలో గ్యాస్ ప్రాణవాయువులాంటిదని, గ్యాస్ లేకపోవడం వల్ల వంటలు చేయడం అసాధ్యంగా మారిందని అన్నారు. ఒక సిలిండర్ ద్వారా రోజుకు సుమారు 309 మందికి మాత్రమే భోజనం తయారు చేయగలమని, ప్రస్తుతం సరఫరా లేకపోవడం వల్ల అల్పాహారం, భోజనాల ఏర్పాటులో తీవ్ర సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. డీలర్లతో చర్చలు జరిపినా సమస్యకు సరైన పరిష్కారం దొరకలేదని, కనీసం నామమాత్రంగా అయినా గ్యాస్ సరఫరా చేయాలని కోరామని చెప్పారు. అవసరమైతే డొమెస్టిక్ గ్యాస్ ద్వారా అయినా హాస్టళ్లకు తాత్కాలికంగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టళ్లను ప్రాధాన్యత రంగంగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని సరిపడ గ్యాస్ అందించాలన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన ఈ సమస్యను ప్రభుత్వము అత్యవసరంగా పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ మహిధర్, నాయకులు జయరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మధు, సూర్య, ప్రతాప్ రెడ్డి, వర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హోంవర్క్ చేయలేదన్న కారణంతో విద్యార్థులపై హెచ్ఓడీ దాడి


- 15 మంది విద్యార్థులను గదిలో బంధించి కేబుల్ వైర్‌తో కొట్టిన హెచ్ఓడీ
- విద్యార్థుల ఒళ్లంతా గాయాలు... తల్లిదండ్రుల ఆగ్రహం
- రత్నపురి ఇన్‌స్టిట్యూట్ ఘటనపై గ్రామంలో ఉద్రిక్తత
- హెచ్ఓడిని అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, ఏఐఎస్ఎఫ్ ధర్నా
- బుధవారం రత్నపురి ఇన్‌స్టిట్యూట్ ముందు తల్లిదండ్రుల ఆందోళన

**పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు**

- విద్యార్థులకు నచ్చచెప్పి శాంతింప చేసిన సీఐ రమణ రెడ్డి, ఎస్సై శ్రీధర్ రెడ్డి
- శివారెడ్డిని సస్పెండ్ చేస్తామని డైరెక్టర్ వీఆర్ డాట్ల హామీ








**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 11:** సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులో ఉన్న రత్నపురి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో హెచ్ఓడీ శివారెడ్డి విద్యార్థులపై దారుణంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. హోంవర్క్ చేయలేదన్న కారణంతో సుమారు 15 మంది మొదటి సంవత్సరం విద్యార్థులను ఒక గదిలో బంధించి కేబుల్ వైర్‌తో విచక్షణ రహితంగా కొట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలు అయినట్లు సమాచారం. ఈ ఘటన వెలుగులోకి రావడంతో బుధవారం రత్నపురి ఇన్‌స్టిట్యూట్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. తమ పిల్లలను అమానుషంగా కొట్టిన హెచ్ఓడిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఒళ్లంతా గాయాలతో ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకుని తల్లిదండ్రులను శాంతింప చేశారు. సీఐ రమణ రెడ్డి, ఎస్సై శ్రీధర్ రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులకు నచ్చచెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

**ఈ ఘటనను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ,**

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు కళాశాల ముందు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులపై కేబుల్ వైర్‌తో దాడి చేయడం దారుణమని ఖండించారు. విద్యార్థులను క్రమశిక్షణ పేరుతో శారీరకంగా హింసించడం పూర్తిగా తప్పని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటివరకు సంబంధిత హెచ్ఓడిని పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడం దురదృష్టకరమని, ప్రస్తుతం అతను పరారీలో ఉన్నట్లు సమాచారం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడి చేసిన హెచ్ఓడీ శివారెడ్డిని సస్పెండ్ చేస్తామని రత్నపురి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ వీఆర్ డాట్ల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు, సిఐటియు మండల నాయకులు శేఖర్, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**తల్లిదండ్రుల,గురువుల పేర్లు నిలబెట్టాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి**



**చెన్నూర్ మార్చి11(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 130 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రులు, గురువుల పేరును నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, లక్ష్యంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అనంతరం పోలీసులు 'డ్రగ్స్ రహిత తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్సైలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం

**జిల్లాలో నేర నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి**

**నల్లగొండ జిల్లా ఎస్పీ పవార్**

**డయల్ 100కు వెంటనే స్పందించి బాధితులకు త్వరిత సేవలు అందించాలి**




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సమర్థవంతంగా అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో, నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో, జిల్లాలో నమోదవుతున్న నేరాల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టుల ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చేపడుతున్న చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు పోలీసులు వెంటనే స్పందిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100 కు వచ్చే కాల్స్‌పై వెంటనే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పోలీసు సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు సమగ్ర చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు మరింత పెంచాలని సూచిస్తూ, నేరాల గుర్తింపు, విచారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును, వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారికి నాణ్యమైన, సత్వర పోలీసు సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల ప్రజలతో, సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే అక్రమ గంజాయి రవాణా, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా, మౌఖికంగా సమాచారం అందిస్తే మహిళలు, చిన్నారులు తదితర బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే, వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకువచ్చిందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో, ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.